



క్రోసూరులో...



మహిళల హర్షాతిరేకం..





సత్తెనపల్లిలో జన సందోహం



క్రోసూరులో...

బాబుకు.. బ్రహ్మరథం



- దద్దరిల్లిన క్రోసూరు, సత్తెనపల్లి
- భారీగా తరలివచ్చిన మహిళలు, మైనార్టీలు

క్రోసూరు, సత్తెనపల్లి(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి), ఏప్రిల్ 6: జనమే జనం.. మహిళలు, యువత, పిల్లలు పోటెత్తారు. ప్రజాగళం సభలు దద్దరిల్లాయి. పల్నాట ఎన్నికల శంఖారావం పూరించేందుకు వచ్చిన టీడీపీ అధినేత చంద్రబాబుకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. భారీగా తరలివచ్చిన ప్రజానీకంతో క్రోసూరు, సత్తెనపల్లి ప్రధాన రహదారులు జనసంద్రాన్ని తలపించాయి. అడుగడుగునా ప్రజలు అధినేతకు అపూర్వ స్వాగతం పలికారు. సభలకు జనం పోటెత్తడంతో కూటమి శ్రేణుల్లో సరి కొత్త ఉత్సాహాన్ని నింపింది. చంద్రబాబు ప్రసంగాలకు ప్రజల నుంచి అద్భుతమైన స్పందన లభించింది. ఎక్స్‌కవేటర్ల సాయంతో భారీ పూలమాలలతో అభిమానులు, నేతలు చంద్రబాబును ఘనంగా సత్కరించారు. క్రోసూరులోని ఎన్టీఆర్ సెంటర్, సత్తెనపల్లిలోని ఆర్టీసీ బస్టాండ్ సెంటర్లలో జరిగిన ప్రజాగళం సభల్లో చంద్రబాబు ప్రసంగించారు. క్రోసూరు, సత్తెనపల్లికి ఎన్నోసార్లు వచ్చా.. ఈసారి మాత్రం ఎక్కడాలేని ఉత్సాహం వచ్చిందని జనాన్ని చూసిన అధినేత ఆనందం వ్యక్తం చేశారు. తొలుత చంద్రబాబు హెలికాప్టర్‌లో క్రోసూరుకు వచ్చారు. ఆ తర్వాత రోడ్‌షోగా క్రోసూరు, సత్తెనపల్లిలో పర్యటించి ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సభల్లో ప్రసంగించారు. దారిపొడవునా ప్రజలు బాబుకు నీరాజనాలు పట్టారు. మండు టెండ ని లెక్క చేయకుండా వేలాదిమంది ప్రజలు శనివారం మధ్యాహ్న మే అందుకూరు కూడలికి తరలివచ్చి నిరీక్షించారు.



సత్తెనపల్లిలో ప్రసంగిస్తున్న కన్నా లక్ష్మీనారాయణ, అభివాదం చేస్తున్న చంద్రబాబు, పక్కన శ్రీకృష్ణ దేవరాయలు

క్రోసూరులో కొమ్మాలపాటి, భాష్యం ప్రవీణ్ అనుచరులు, జనసేన, బీజేపీ కార్యకర్తలు ఐక్యతని చాటారు. కొమ్మాలపాటి శ్రీధర్ అధ్యక్షతన సభ నిర్వహించాలని భాష్యం ప్రవీణ్‌కి ఆదేశాలు జారీ చేశారు. సభలో చంద్రబాబు ప్రసంగం ప్రారంభిస్తూనే పెదకూరపాడు మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్‌కు ఎమ్మెల్సీ పదవిని ప్రకటించారు. క్రోసూరు పర్యటన ముగించుకుని సత్తెనపల్లికి చేరుకోవడానికి ఆలస్యమైనప్పటికీ వేలాది మంది ప్రజలు చంద్రబాబు రాక కోసం నిరీక్షించారు. రాత్రి 10 గంటలైనా ఎంతో ఓపిగ్గా జనం చంద్రబాబు ప్రసంగాన్ని ఆలకించారు.

సత్తెనపల్లిలోనే బస

సత్తెనపల్లిలో శనివారం రాత్రి చంద్రబాబు బస చేశారు. సభ అనంతరం పట్టణంలోని వెంకటేశ్వర గ్రాండ్‌కు వెళ్లారు. ఆదివారం ఉదయం 10.30 గంటల నుంచి ఒంటి గంట వరకు పార్టీ నేతలతో సమావేశం కానున్నారు. పల్నాడు జిల్లాలోని ఏడు అసెంబ్లీ అభ్యర్థులు, లోక్‌సభ అభ్యర్థి లావుతో ఎన్నికల వ్యూహాలపై చంద్రబాబు చర్చించనున్నారు. అనంతరం మధ్యాహ్నాం రెండు గంటల తర్వాత చంద్రబాబు హెలికాప్టర్లో కృష్ణా జిల్లా పామర్రు బయలుదేరి వెళ్తారని టీడీపీ నేతలు తెలిపారు.



ప్రసంగిస్తున్న జంగా, పక్కన యరపతినేని



కపిలవాయికి పసుపు కండువా కప్పుతున్న చంద్రబాబు

- నాది విజన్.. జగన్‌ది పాయిజన్. గంజాయి కావాలంటే జగన్ రావాలి.. గంజాయి పోవాలంటే ఎన్డీయే అధికారంలోకి రావాలి.
- జాబ్ కావాలంటే బాబు రావాలి. మెగా డీఎస్సీ నిర్వహిస్తా. జాబ్ క్యాలండర్‌ను అమలు చేస్తా. 20 లక్షల ఉద్యోగాలు ఇస్తాం. ఉద్యోగం వచ్చే వరకు నిరుద్యోగులకు ఉద్యోగ భృతి ఇస్తాను.
- వంద రోజుల్లో జే బ్రాండ్ మద్యం, గంజాయి, డ్రగ్స్‌ను నిర్మూలిస్తా.
- ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్‌కు కట్టుబడి ఉన్నా. దుల్హాన్.. రంజాన్ కానుకను అందిస్తా.
- కార్మికుల ఉపాధికి గండి కొట్టిన ఫ్యాన్‌కు ఈ ఎన్నికల్లో సమాధి కట్టాలి.
- సీఎం జగన్ జనానికి రూ.10 ఇచ్చి వారి నుంచి వివిధ రూపాల్లో రూ.100 తీసుకుంటున్నారు. పింఛన్ల పంపిణీలో జగన్ శవరాజకీయాలు చేస్తున్నారు.
- అధికారంలోకి రాగానే అమరావతిని నిర్మించి, పరిశ్రమలు తీసుకొచ్చి ఉపాధి కల్పించి వలసలు నివారిస్తా. పేదరికంలేని రాష్ట్రంగా తయారు చేస్తా.
- సంపద సృష్టించి అందరికీ పంచే పార్టీ తెలుగుదేశం. సూపర్ సిక్స్‌తో అందరి జీవితాలు మారతాయి.

గోదావరిని తీసుకొచ్చి.. సస్యశ్యామలం చేస్తా



- ఎన్డీఏ విజయంతో భవిష్యత్‌కు బంగారు బాటలు
- ఉచిత ఇసుక అందించి కార్మికులకు ఉపాధి కల్పిస్తా
- క్రోసూరు, సత్తెనపల్లి ప్రజాగళం సభల్లో చంద్రబాబు

ఈ ఏడాది సాగునీరు లేక రైతులు తీవ్రంగా నష్టపోయారు. నేను అధికారంలో ఉండంగా గోదావరి జలాలను సాగర్ కుడి కాల్వకు తరలించే ఎత్తిపోతల పథకాన్ని చేపడితే ఈ దుర్మార్గపు జగన్ దానిని నిలిపివేశాడు. మళ్లీ అధికారంలోకి రాగనే యుద్ధప్రాతిపదికన గోదావరి జలాల తరలింపు పథకాన్ని పూర్తి చేస్తా. గోదావరి జలాలతో ఆయకట్టును సస్యశ్యామలం చేస్తాను.. అని టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు క్రోసూరు.. సత్తెనపల్లి ప్రజాగళం సభల్లో స్పష్టం చేశారు. ఆయా సభల్లో ఆయన ప్రసంగిస్తూ అన్నదాతలకు రూ.20 వేలు ఆర్థిక సహాయంతో పాటు ప్రతీ ఎకరాకు సాగు నీరు అందించేందు కోసం ప్రాజెక్టులు పూర్తి చేస్తానని తెలిపారు. ఎన్నికల వరకు యువకులు సైకిల్‌పై తిరిగి ఎన్డీఏను గెలిపిస్తే భవిష్యత్‌కు బంగారు బాటలు వేస్తానని చెప్పారు. ఇసుక ఉచితంగా అందించి భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి కల్పిస్తానన్నారు. అమరావతిలో ఎలాంటి అవకతకలు జరగలేదని, కానీ కావాలనే దానిని చంపేశారన్నారు. పెదకూరపాడులో కూడా ఐటీ పార్క్ వస్తుందని హామీ ఇచ్చారు.

టీడీపీలోకి ఎమ్మెల్సీ జంగా, కపిలవాయి

పసుపు కండువా కప్పి ఆహ్వానించిన చంద్రబాబు

పల్నాడు జిల్లాలో వైపీపీకి బిగ్‌షాక్ తగిలింది. ప్రజాగళం సభల్లో వైసీపీ సీనియర్ నేతలు ఆ పార్టీని వీడి చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరారు. గురజాల నియోజవర్గానికి చెందిన బీసీ నేత ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి తన అనుచరులతో సత్తెనపల్లి ప్రజాగళం సభలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. అదేవిధంగా క్రోసూరు సభలో నరసరావుపేటకి చెందిన వైసీపీ ముఖ్య నాయకుడు, బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కపిలవాయి విజయ్ కుమార్, న్యాయవాది చిన్నపరెడ్డి టీడీపీలో చేరారు. వీరికి చంద్రబాబు పసుపు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జంగా మాట్లాడుతూ రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధికి విజన్ ఉన్న నేత చంద్రబాబు అవసరం ఉందన్నారు. పల్నాడు, రాష్ట్ర దిశ దశ మారాలంటే చంద్రబాబును సీఎంని చేసుకోవాలన్నారు.





క్రోసూరులో చంద్రోత్సాహం





క్రోసూరు సభలో ప్రసంగిస్తున్న భాష్యం ప్రవీణ్,పక్కన చంద్రబాబు, కొమ్మాలపాటి



క్రోసూరులో మిద్దెక్కిన అభిమానం..

రంజాన్ వేళలు


ఇఫ్తార్ (సాయంత్రం) 6.27(ఆదివారం)
సహారీ (ఉదయం) 4.40 (సోమవారం)


LYCA
SUBASKARAN
PRESENTS
ULAGANAYAGAN
KAMAL HAASAN
IN
SHANKAR'S
భారతీయుడు II
ZERO TOLERANCE
RELEASING IN
JUNE 2024
IN CINEMAS WORLDWIDE
MUSIC ANIRUDH DIRECTOR OF PHOTOGRAPHY RAVI VARMAN
G.K.M.TAMIL KUMARAN - M.SHENBAGAMOORTHY
PRODUCED BY SUBASKARAN
NETFLIX


ZEE STUDIOS & BONEY KAPOOR PRESENT
IN ASSOCIATION WITH FRESHLIME FILMS
IN CINEMAS
THIS WED.
BONEY KAPOOR'S
MAIDAAN
BASED ON A TRUE STORY
EXPERIENCE IT IN IMAX
ADVANCE BOOKING NOW OPEN
A FILM BY AMIT RAVINDERNATH SHARMA
BAYVIEW PROJECTS


VIJAY ANTONY FILM CORPORATION
MEERA VIJAY ANTONY
PRESENTS
WORLDWIDE RELEASE
APRIL 11
MYTHRI
లవ్ గురు
VINAYAK VAITHIANATHAN
U/A


MAHATEJA
APRIL
19
IN
THEATERS
TENANT
SCREENPLAY, DIALOGUES & DIRECTION Y. YUGANDHAR PRODUCER CHANDRASHEKHAR REDDY MOGULLA
ADITYA MUSIC


PARAVA FILMS
GOKULAM GOPALAN
SREE GOKULAM MOVIES
మలయాళంలో 200 కోట్లు సాధించిన
మంజుమ్మల్ BOYS
WRITER & DIRECTOR CHIDAMBARAM
PRODUCED BY BABU SHAHIR, SOUBIN SHAHIR, SHAWN ANTONY
ADVENTUROUS
BLOCKBUSTER
think music
MYTHRI MOVIE MAKERS


SUMMER FAMILY ENTERTAINER
VIJAY DEVERAKONDA
THE FAMILY STAR
PARASURAM
RAJU SHIRISH VASUVARMA
'DIL' RAJU PRODUCTION
NOW IN
CINEMAS



బిల్డ్ అమరావతి అంటూ వెంకటపాలెం రైతు ధర్నా శిబిరంలో నినాదాలు చేస్తున్న మహిళలు

రాష్ట్ర రాజధాని అమరావతి విధ్వంసం సిగ్గుచేటు

● 1572వ రోజుకు చేరుకున్న రైతు ఆందోళనలు

తుళ్లూరు, ఏప్రిల్ 6: రాష్ట్ర రాజధాని అమరావతిని విధ్వంసం చేయటం సిగ్గుచేటని 33వేల ఎకరాల భూములు త్యాగం చేసిన రైతులు పేర్కొన్నారు. బిల్డ్ అమరావతి, సేవ్ ఆంధ్రప్రదేశ్ అంటూ రైతులు, రైతు కూలీలు, మహిళలు చేస్తున్న ఆందోళనలు శనివారం నాటికి 1572వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా రైతు ధర్నా శిబిరాలు, ఇళ్ల వద్ద నుంచి ఆందోళనలు, నిరసన దీక్షలు చేస్తున్న పలువురు రైతులు మాట్లాడుతూ మూడు రాజధానులని రాష్ట్రాభివృద్ధికి గండి కొట్టారన్నారు. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం తీర్పును పరిగణనలోకి తీసుకొని అమరావతి అభివృద్ధి కొనసాగించాలని డిమాండ్ చేశారు. అమరావతి వెలుగు కార్యక్రమం కొనసాగింది. బిల్డ్ అమరావతి జై ఆంధ్రప్రదేశ్ అంటూ దీపాలు వెలిగించి నినాదాలు చేశారు.

అభివృద్ధి-సంపద-సంక్షేమం

● అదే టీడీపీ విధానం.. నినాదం
● పట్టుదలతో లక్ష్యాన్ని చేరుకునేందుకు కృషి
● తాడేపల్లిలో అపార్టుమెంట్‌వాసులతో లోకేశ్

మంగళగిరి, ఏప్రిల్ 6: అభివృద్ధితోనే సంపద సృష్టి సాధ్యపడుతుంది. ఆ సత్యాన్ని టీడీపీ నమ్ముతుంది. సంపాదన ఉంటే ఖర్చు ఎంతైనా చేయవచ్చు. సంక్షేమానికి పెద్దపీట వేయవచ్చు. అభివృద్ధి-సంపద-సంక్షేమం అనేదే టీడీపీ విధానం. నినాదం.. అని ఆ పార్టీ మంగళగిరి అభ్యర్థి నారా లోకేశ్ తేల్చి చెప్పారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా లోకేశ్ శనివారం తాడేపల్లిలోని పూజిత అపార్టుమెంట్‌వాసులతో సమావేశమై ప్రసంగించారు. జగన్ తిరోగమన చర్యలతో తమ లక్ష్యం కొంత కష్టంతో కూడుకున్నదే అయినా పట్టుదలతో లక్ష్యాన్ని చేరుకుంటామన్నారు. పెద్దఎత్తున పరిశ్రమలను రప్పించి ఇరవై లక్షల మందికి ఉద్యోగాలను ఇప్పించడమే ధ్యేయంగా పనిచేస్తామన్నారు. ఉపాధికల్పన యజ్ఞం ద్వారా రాష్ట్ర సంపద రెండున్నర రెట్లు వృద్ధి చెందుతుందన్న నమ్మకం తమకుందన్నారు. దీని వల్ల ఇప్పటికన్నా మరింత మెరుగైన సంక్షేమాన్ని ప్రజలకు అందించవీలతుందన్నారు. అప్పులు చేసి సంక్షేమం చేస్తే.. పన్నులు, చార్జీల రూపంలో ప్రజలపై భారాన్ని వేయాల్సి వస్తుదన్నారు. ప్రస్తుతం జగన్ పాలనలో ఇన్నిరకాల పన్నులు ఈ రీతిన పెరగడానికి రూ.12 లక్షల కోట్ల అప్పుల భారమే కారణమన్నారు. గన్నవరం ఎయిర్‌పోర్టుకి భూములిచ్చిన రైతులకు అధికారంలోకి వచ్చిన రెండు మాసాల్లోగా రాజధాని అమరావతి ఏరియాలో భూములు కేటాయించి వారికి న్యాయం చేస్తామని చెప్పారు. మంగళగిరికి పరిశ్రమలు రావన్న ఎమ్మెల్యే ఆళ్ల వ్యాఖ్యలపై లోకేశ్ మండిపడ్డారు. విధ్వంసకర పాలన వల్లే ఒక్క పరిశ్రమ, ఒక్కరికి ఉద్యోగం కానీ రాలేదన్నారు. దీంతో ఉద్యోగాల కోసం మన పిల్లలు పొరుగు రాష్ట్రాలకు వెళ్లాల్సివచ్చిందన్నారు. అధికారంలో లేకపోయినా ఐదేళ్లుగా తాను 29 సంక్షేమ పథకాలను నియోజకవర్గంలో అమలుచేశానని గుర్తుచేశారు. ఐటీ కంపెనీ రప్పించి 150 మందికి ఉద్యోగాలను కూడా ఇప్పించానన్నారు. చేనేతల కోసం వీవర్స్‌శాలను ఏర్పాటు చేసి టాటా సంస్థతో ఒప్పందం చేసుకుని చేనేత కార్మికులకు మెరుగైన ఉపాధి అవకాశాలను కల్పించామన్నారు. ప్రజాప్రభుత్వం ఏర్పాటయ్యాక మంగళగిరిలో గోల్డ్ క్లస్టర్‌ను ఏర్పాటుచేసి 40 వేలమందికి ఉపాధిని కల్పించి తీరుతామని చెప్పారు.



తాడేపల్లిలోని పూజిత అపార్టుమెంటు వాసులతో మాట్లాడుతున్న నారా లోకేశ్

రివర్‌ఫ్రంట్‌ను అభివృద్ధి చేయాలి

అమరావతిలో కరకట్ట వెంబడి రివర్‌ఫ్రంట్‌ను హైదరాబాద్ ట్యాంక్‌బండ్ మాదిరి అభివృద్ధి చేయాలని, అమరావతిని కల్చరల్ అండ్ హెరిటేజ్ సెంటర్‌గా అభివృద్ధి చేయాలని పూజిత అపార్టుమెంట్‌వాసులు కోరారు. మంగళగిరి ప్రాంతంలో పెయింటింగ్ పరిశ్రమలను, పసుపు ఆధారిత ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలను అభివృద్ధి చేయాలన్నారు. మంగళగిరి, తాడేపల్లి ప్రాంతాల్లో వాటర్ స్పోర్ట్స్ గేమ్స్‌ను అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. అమరావతిలోని విట్, ఎస్ఆర్ఎం వంటి విద్యాసంస్థలకు వెళ్లే రహదారులను అభివృద్ధి చేయాలని, డిజిటల్ లైబ్రరి, వర్క్‌షాపులు, రీసెర్చి సెంటర్‌ను ఏర్పాటుచేయాలని కోరారు. వారి సమస్యలపై లోకేశ్ స్పందిస్తూ అధికారంలోకి వచ్చాక వీధిలైట్లు, అండర్ గ్రౌండు డ్రెయినేజి, ప్రతి ఇంటికి కుళాయి, కృష్ణానదిపై అవసరమైన చోట్ల, కాల్వలపై చెక్ డ్యామ్‌లను ఏర్పాటుచేస్తామని, కొండ ప్రాంతాల్లో హైకింగ్ ట్రయల్స్‌ను అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నందం అబద్దయ్య, వల్లభనేని వెంకట్రావు, అమరా సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యేలు జీవీ, మక్కెన

పల్నాడు ప్రజలకు మాటిచ్చి మోసం చేశారు

● క్షమాపణ చెప్పాకే జగన్ ఇక్కడ అడుగు పెట్టాలి
● జీవీ ఆంజనేయులు

వినుకొండ, ఏప్రిల్ 6: మాటిచ్చి మోసం చేసిన జగన్ పల్నాడు ప్రజలకు బేషాతరుగా క్షమాపణ చెప్పాకే పల్నాడు గడ్డపై అడుగు పెట్టాలని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు జీవీ ఆంజనేయులు అన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే మక్కెనతో కలసి శనివారం ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. జీవీ మాట్లాడుతూ గడిచిన ఐదేళ్లలో సీఎం జగన్, ఎమ్మెల్యే బొల్లా పల్నాడుకు తీరని ద్రోహం చేశారన్నారు. పల్నాడు ప్రాంతానికి కరువు తీర్చడం కోసం టీడీపీ హయాంలో చంద్రబాబు గోదావరి, పెన్నా అనుసంధానం చేసి నకరికల్లు వద్ద ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేసి రూ.6వేల కోట్లు నిధులు కేటాయిస్తే జగన్ దాన్ని అటకెక్కించారని అన్నారు. వినుకొండలో 100పడకల ఆసుపత్రి నిర్మిస్తామని, బొల్లాపల్లి చెరువుకు ప్రధాన కాలువ నుండి నీటి సరఫరా చేస్తామని, మైనారిటీ, గురుకుల పాఠశాలకు నిధులిస్తామని, వరికపూడిశెల ప్రాజెక్టును పూర్తిచేస్తామని చెప్పి మోసం చేశారన్నారు. సీఎంని అడిగే ధైర్యం బొల్లాకు లేదన్నారు. మాజీ ఎమ్మెల్యే మక్కెన మాట్లాడుతూ బొల్లాపల్లి మండలంలో తాగునీటి కష్టాలు తీర్చడానికి రూ.10కోట్లు, తారురోడ్ల నిర్మాణానికి రూ.20కోట్లు, 100 పడకల ఆసుపత్రికి, ముస్లిం మైనారిటీ కళాశాలలకు నిధులు మంజూరైనట్లు బొల్లా పచ్చి అబద్దాలు చెప్పారని మండిపడ్డారు. వినుకొండ ప్రజలు తెలివైనవారని, బొల్లాకు బుద్ధిచెప్పడం ఖాయమన్నారు. నియోజకవర్గ పరిశీలకుడు మానుకొండ శివప్రసాద్, షమీంఖాన్, ఆయూబ్ ఖాన్, పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.

సంక్షేమం పేరిట బటన్ నొక్కుడుతో మోసం

● మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు



భవిష్యత్ గ్యారెంటీ పత్రాలను ప్రదర్శిస్తున్న మాజీ మంత్రి ప్రత్తిపాటి తదితరులు

చిలకలూరిపేట అర్బన్, ఏప్రిల్6: నవరత్నాల సంక్షేమ రాజ్యం అంటూ బోగస్ బటన్ నొక్కుళ్లతో ఇంకెంత కాలం ప్రజలను మోసం చేస్తావు జగన్ అని మాజీమంత్రి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు ప్రశ్నించారు. పట్టణంలో 25వ వార్డులో కుటుంబ సాధికార సారథులు, బూత్ కన్వీనర్లు, పార్టీ నాయకులతో ప్రత్తిపాటి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల డ్వాక్రా మహిళలకు ఆసరా, విద్యార్థులకు విద్యా దీవెన, రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ, నగదు అన్ని విషయాల్లోను బటన్‌లు నొక్కినా డబ్బులు మాత్రం లబ్ధిదారుల ఖాతాల్లో వేయలేదని ఆయన ధ్వజమెత్తారు. పింఛన్ల పంపిణీ విషయంలో ఇంటింటికి వెళ్ళటం కుదర లేదని రాద్ధాంతం చేస్తున్న అధికార పక్షాన్ని బటన్‌లు నొక్కిన మొత్తాలను ఖాతాల్లో వేయకుండా ఎవరు అడ్డుకున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. బటన్ నొక్కి నెల కావస్తున్నా 90శాతం విద్యార్థులకు విద్యాదీవెన అందలేదని, కరువు, తుఫాన్‌ల పరిస్థితుల్లో నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సాయం కూడా అందించ లేదని వాపోయారు. సొంత కాంట్రాక్టర్ల బిల్లుల కోసం వేల కోట్ల రూపాయలు మళ్ళించి చెల్లింపులు చేస్తున్న జగన్ సర్కార్ పేదల సంక్షేమంపై ఎందుకింత నిర్లక్ష్యం వహిస్తుందో చెప్పాలన్నారు.

లావు, శ్రీధర్‌లపై చంద్రబాబు ప్రశంసలు

● కొమ్మాలపాటికి ఎమ్మెల్సీ పదవిస్తానని ప్రకటన



చంద్రబాబుతో లావు శ్రీకృష్ణదేవరాయలు, భాష్యం ప్రవీణ్

సత్తెనపల్లి, ఏప్రిల్ 6: క్రోసూరులో శనివారం జరిగిన సభలో చంద్రబాబు నరసరావుపేట లోక్‌సభ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు, పెదకూరపాడు మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్‌లను ప్రశంసించారు. వివాదాలకు దూరంగా ఉంటూ, అభివృద్ధి కోసం పనిచేసే నేత లావు అని కొనియాడారు. అమరావతిని ధ్వంసం చేస్తుంటే సహించలేక జగన్‌తో ఇక చాలని బయటకు వచ్చిన వ్యక్తి శ్రీకృష్ణదేవరాయలన్నారు. అదే నంబూరు శంకరరావు ఒక్కసారైనా అమరావతి గురించి మాట్లాడావా? అంటూ నిలదీశారు. 'లావు' మీద ప్రజల్లో ఉన్న విశ్వాసం, నమ్మకం సభలో ప్రస్ఫూటంగా కనిపిస్తోందన్నారు. ఆయనను ప్రజలంతా స్వీకరించారని సభలో వస్తున్న స్పందనే చెబుతోందన్నారు. పెదకూరపాడు మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ పార్టీని కాపాడారని, పార్టీ కోసం కష్టపడ్డారన్నారు. శ్రీధర్ లాంటి నాయకుడు దొరకడం అదృష్టమన్నారు. తాను ఎక్కడా ఎవరికి ఫలానా పదవి ఇస్తానని చెప్పనని, అయితే ఇక్కడ శ్రీధర్‌కి ఎమ్మెల్సీ ఇస్తానని చెప్పానంటే అది ఆయన ప్రత్యేకత అన్నారు. భాష్యం ప్రవీణ్ పేరు ప్రకటించిన తర్వాత శ్రీధర్ నా వద్దకు వచ్చి భారీ మెజార్టీతో ప్రవీణ్‌ని గెలిపించుకుని వస్తానన్నారు. అది కొమ్మాలపాటికి పార్టీ మీద ఉన్న విధేయతని అని ఆయన్ను ప్రశంసించారు.

చంద్రబాబుతోనే సాధ్యం : లావు

సాగు, తాగు నీటి కష్టాలకు పరిష్కారం గోదావరి, కృష్ణా అనుసంధానం చేయాలని, ఆ పని జరగాలంటే చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. జలజీవన్ మిషన్‌తో ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా తాగునీటిని అందిస్తామని హామీ ఇచ్చారు. అమరావతిని రాజధానిగా అభివృద్ధి చేసుకుంటేనే పరిశ్రమలు, ఉద్యోగాలు వస్తాయన్నారు. దుల్హన్ పథకం, బీసీలకు రక్షణ చట్టం తీసుకువస్తామని, 50 ఏళ్లకే పింఛన్లు ఇస్తామన్నారు. ప్రతి రూపాయి దళితులకే ఖర్చు పెడతామని హామీ ఇచ్చారు.

బీసీలకు టిక్కెట్ ఇవ్వం పో అన్నారు

● ఎమ్మెల్సీ జంగా ఆవేదన



దాచేపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి

దాచేపల్లి, ఏప్రిల్6: నాలుగుసార్లు పోటీ చేశాను.. రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచాను.. నాకు టిక్కెట్ ఇవ్వాలని వైసీపీ అధిష్ఠాన వర్గాన్ని అడిగితే నీకు టిక్కెట్ ఇవ్వం.. పో అన్నారని ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి తెలిపారు. శనివారం గుర్రం జాషువా, మహాత్మా జ్యోతిరావుపూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో జంగా మాట్లాడుతూ గురజాలలో గెలిచినా ఓడినా బీసీ సామాజికవర్గానికి టిక్కెట్ ఇవ్వాలని కోరామన్నారు. కానీ ఇప్పుడున్న కాసు మహేష్‌రెడ్డికే ఇస్తామని అధిష్టానం స్పష్టం చేసిందని తెలిపారు. బీసీలు సామాజికంగా ఎదగకూడదా, రాజకీయ ప్రాధాన్యత వారికి అవసరం లేదా అని జంగా ప్రశ్నించారు. రాష్ట్ర వ్యాప్తంగా 139 మంది బీసీ వర్గాల జీవన ప్రమాణం, విద్య, పలు అంశాలపై అధ్యయనం చేసి సీఎం జగన్‌కు నివేదిక అందజేశానన్నారు. జగన్ గెలుపుకు బీసీల ప్రధాన భూమిక పోషించాను. బీసీలకు పదవులిచ్చారు కానీ పదవులకు తగిన గౌరవం లేదు. నా ఆత్మగౌరవంపై దెబ్బకొట్టారు. నన్ను నమ్ముకున్న నా కార్యకర్తలను, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలను అవమానపరిచి ఇబ్బంది పెట్టారు. ఈ విషయాలన్నీ అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదని జంగా ఆవేదన వ్యక్తం చేశారు. నా తుదిశ్వాస వరకు ఎస్సీ, ఎస్టీ, బీసీల గౌరవం కోసం పోరాటం చేస్తానన్నారు. ఆయనతో పాటు బడుగు బలహీనవర్గాల నాయకులు, పల్నాడు బలహీనవర్గాల ఐక్యవేదిక సభ్యులు ఉన్నారు. 150కి పైగా వివిధ వాహనాల్లో జంగా సత్తెనపల్లిలోని చంద్రబాబు సభకు భారీ ర్యాలీగా తరలివెళ్లారు.

వ్యాపారుల సమస్యలు పరిష్కరిస్తా

● చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులతో పెమ్మసాని



సమావేశంలో మాట్లాడుతున్న పెమ్మసాని, నసీర్, మాధవి

గుంటూరు, ఏప్రిల్ 6(ఆంధ్రజ్యోతి): వ్యాపారస్తుల సమస్యలు పరిష్కరిస్తానని, చిన్న చిన్న వ్యాపారస్తులు పడే ఇబ్బందులకు పరిష్కార మార్గాలు చూపుతానని గుంటూరు పార్లమెంట్ కూటమి అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. గుంటూరులోని చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో శనివారం జరిగిన ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వచ్చాక ఏ ఒక్కరూ ఇబ్బంది పెట్టకుండా జాగ్రత్తలు తీసుకుంటామని, అండగా ఉంటామని హామీ ఇచ్చారు. గుంటూరు తూర్పు నియోజకవర్గ కూటమి అభ్యర్థి మహమ్మద్ నసీర్ మాట్లాడుతూ వన్‌టౌన్‌లో ప్రశాంతంగా జీవించే వ్యాపారస్తుల ఆస్తులను కొందరు నాయకులు కబ్జా చేసే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఒక చేతకాని దద్దమ్మ పాలనలో గుంటూరు ప్రజల అవస్థలు పడుతున్నారన్నారు. పెమ్మసాని అడుగుజాడల్లో నడుస్తూ పెద్దవారికి తమ్ముడిగా చిన్నవారికి అన్నగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి పిడుగురాళ్ల మాధవి మాట్లాడుతూ అందరి సమస్యలను తన సమస్యలుగా భావించి పరిష్కరిస్తానని చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ నగర అధ్యక్షుడు డేగల ప్రభాకర్, కార్పొరేటర్ ఈరంటి వరప్రసాద్(బాబు), గుంటూరు చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ ఆతుకూరి ఆంజనేయులు, మిర్చి మార్కెట్ యార్డుమాజీ వైస్ చైర్మన్ కొత్తూరి వెంకట్, కార్పొరేటర్ పోతురాజు సమత, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి జాతీయస్థాయి నాటికల పోటీలు

యడ్లపాడు, ఏప్రిల్ 6: కళలు, కళాపరిషత్‌లు, కళాకారులను ప్రోత్సహించేందుకు ప్రకాశం, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల పరిధిలోని ఏడు కళాపరిషత్‌లతో కలిపి తెలుగు నాటక కళాపరిషత్‌ల సమ్మేళనం 'వేదిక' గత ఏడాది డిసెంబరులో ఏర్పాటైంది. ఈ వేదిక ఏర్పడిన తరువాత తొలి సారిగా లింగారావుపాలెం కొండవీటి కళాపరిషత్, యడ్లపాడు పుచ్చలపల్లి సుందరయ్య కళాపరిషత్‌లు సంయుక్తంగా జాతీయస్థాయి నాటకోత్సవాలు నిర్వహిస్తున్నాయి. ఈ నెల 7 ఆదివారం నుంచి నాలుగు రోజులపాటు నిర్వహిస్తున్న ఈ పోటీల్లో భాగంగా 7, 8 తేదీలలో లింగారావుపాలెం జడ్పీ హైస్కూల్ ఆవరణలోని పోసాని సుబ్బారావు చౌదరి స్మారక కళావేదికపైన, 9, 10 తేదీలలో యడ్లపాడులోని పుచ్చలపల్లి సుందరయ్య కళాప్రాంగణంలోని ఎంవీ చౌదరి కళావేదికపైన నాటికల పోటీలను నిర్వహిస్తున్నారు. రోజు 8గంటల నుంచి రాత్రి 11గంటల వరకు మూడు ప్రదర్శనల చొప్పు న నాలుగు రోజులపాటు 12 నాటికలు ప్రదర్శితం అవుతాయని వేదిక, పుచ్చలపల్లి సుందరయ్య కళాపరిషత్ అధ్యక్షుడు ముత్తవరపు సురేష్‌బాబు, కొండవీటి కళాపరిషత్ అధ్యక్షుడు కట్టా శ్రీహరిలు తెలిపారు.

గోశాలకు ఇచ్చిన స్థలాన్ని కాసు అనుచరులు కాజేశారు

● మాతాపిత గోశాల నిర్వాహకులు పిచ్చయ్య



మాట్లాడుతున్న మాతాపితా గోశాల నిర్వాహకులు పసుపులేటి పిచ్చయ్య

దాచేపల్లి, ఏప్రిల్ 6: దాచేపల్లిలో తమకు కేటాయించిన స్థలాన్ని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అనుచరులు ఆన్‌లైన్‌లో తొలగించారని మాతాపిత గోశాల నిర్వాహకులు పసుపులేటి పిచ్చయ్య ఆరోపించారు. ఈ మేరకు సెల్‌ఫోన్‌లో వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. పట్టణంలోని ఎర్రగుంట నాము ప్రాంతంలో గోశాల నిర్వహణకు గత ఏడాది తహసీల్దారు వెంకటేశ్వరనాయక్ 3 ఎకరాల స్థలాన్ని మంజూరుచేశారని తెలిపారు. అయితే ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అనుచరులు ఆన్‌లైన్‌లో తొలగించారని తెలిపారు. ఈ విషయంపై ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి వద్దకు పలుమార్లు తిరిగినా పట్టించుకోలేదని అన్నారు. గోవులకు అన్యాయం చేసిన కాసు మహేష్‌రెడ్డి ఓటు వేసి గెలిపించుకున్నా సామాన్య ప్రజలకు ఏమి న్యాయం చేస్తామని పిచ్చయ్య ప్రశ్నించారు.

వడదెబ్బకు వృద్ధురాలి మృతి

దాచేపల్లి, ఏప్రిల్ 6: వడదెబ్బకు వృద్ధురాలు మృతి చెందిన ఘటన దాచేపల్లిలో చోటు చేసుకుంది. పట్టణంలోని వడియరాజుల కాలనీకి చెందిన ఉప్పు రంగమ్మ(80) శనివారం ఎండధాటికి తుదిశ్వాస విడిచింది.

ట్రాక్టర్ బోల్తాపడి ఇద్దరు మృతి

● దైవదర్శనానికి వెళ్లి వస్తుండగా ఘటన

అమరావతి, ఏప్రిల్ 6: ఆలయాన్ని దర్శించుకుని తిరిగి వెళుతూ ట్రాక్టర్ బోల్తా పడి ఇద్దరు మృతి చెందిన ఘటన మండలంలోని ఉంగుటూరు రోడ్‌లోగల కోల్డ్‌స్టోరేజి సమీపంలో జరిగింది. వివరాలలోకి వెళితే.. పెదకూరపాడు మండల పరిధిలోని కంభంపాడు గ్రామానికి చెందిన ఓ కుటుంబం శనివారం ఉదయం ట్రాక్టర్‌పై వెళ్లి అనంతవరంలోని వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. మధ్యాహ్నం సమయంలో తిరిగి ఇంటికి వస్తుండగా ట్రాక్టర్ ట్రక్కు బోల్తాపడటంతో కె.సామ్రాజ్యం(65), ఆమె మనుమరాలు త్రివేణి(18) అక్కడికక్కడే మృతిచెందారు. మిగిలినవారికి గాయాలు కాగా గుంటూరు ప్రభుత్వవైద్యశాలకు తరలించారు. త్రివేణికి నెలరోజుల క్రితం వివాహం జరిగింది. సమాచా రం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పం చనామా నిర్వహించి కేసు నమోదు చేశారు. పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

ఉప్పటూరి సీతామహాలక్ష్మికి కన్నీటి వీడ్కోలు



ఉప్పటూరి సీతామహాలక్ష్మి అంతిమయాత్రలో పాల్గొన్న స్థానికులు

వట్టిచెరుకూరు, ఏప్రిల్ 5: వేలాదిమంది అభిమానుల మధ్య మాజీ జడ్పీ టీసీ ఉప్పటూరి సీతామహలక్ష్మి భౌతిక కాయానికి కన్నీటి వీడ్కోలు పలికారు. శనివారం ఉదయం పుల్లడిగుంటలోని శ్మశానవాటికలో ఆమె అంత్యక్రియలు జరిగాయి. కుమారుడు, ఎన్ఆర్ఐ ఉప్పటూరి రామ్‌చౌదరి ఆమె చితికి నిప్పంటించి అంత్యక్రియలు నిర్వహించారు. వట్టిచెరుకూరు, ప్రత్తిపాడు మండల గ్రామాల నుంచి తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, ఆమె ద్వారా వివిధ రూపాల్లో సహాయం పొందిన వారు సైతం భారీగా తరలివచ్చి ఘనంగా నివాళులర్పించారు. కుమారుడు రామ్‌చౌదరి, భర్త చినరాములు ప్రోత్సాహంతో అడిగినవారికి కాదనకుండా తోడ్పాటునందించడంతో ప్రతి ఒక్కరి హృదయాల్లో చిరస్మరణీయంగా నిలిచిపోయారని అంతిమయాత్రలో పాల్గొన్న ప్రతి ఒక్కరు వాఖ్యానించారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.3.90 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	154, 163, 174
చికెన్ విత్ స్కిన్	294.00
చికెన్ స్కిన్ లెస్	304.00

పల్నాడు వార్తలు

మాచర్ల ◆ గురజాల ◆ సత్తెనపల్లి ◆ పెదకూరపాడు



జానపాడు సభలో మాట్లాడుతున్న లావు శ్రీకృష్ణదేవరాయలు, వేదికపై యరపతినేని

ప్రాజెక్టులు పూర్తయితేనే సాగునీరు

- మళ్లీ వైసీపీ వస్తే రైతులు వలసకూలీలుగా మారాల్సిందే..
- జూన్ నుండి ఇంటి వద్దకే రూ.4 వేలు పింఛన్
- జానపాడు సభలో ఎంపీ లావు, యరపతినేని

పిడుగురాళ్ల, ఏప్రిల్ 6: 'పల్నాడు పొలాలకు సాగర్ నుంచి సాగునీరు అందాలంటే ప్రాజెక్టులన్నీ పూర్తి కావాల్సిందే. వైసీపీ అధికారంలో వుండగా ప్రాజెక్టులు పూర్తిచేయడం సాధ్యంకాదు. పూర్తిచేసే ఆలోచన కూడా వైసీపీ ప్రభుత్వానికి లేదు' నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవ రాయలు అన్నారు. శుక్రవారం రాత్రి జానపాడు గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారసభలో గురజాల కూటమి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావుతో కలసి ఆయన హాజరయ్యారు. లావు మాట్లాడుతూ.. పల్నాడు ప్రాంతం అభివృద్ధి చెంది ప్రతి ఒక్కరు పాడి పంటలతో సస్యశ్యామలంగా వుండటంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు రావాలంటే చంద్రబాబునాయుడు ప్రభుత్వమే రావాలని తెలిపారు. రైతులందరూ ఆలోచించి చంద్రబాబు నాయకత్వాన్ని బలపరిసేనే వారి బతుకులు బాగుంటాయని, లేకుంటే వలస కూలీలుగా మారాల్సిందేనని అన్నారు. యరపతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ జానపాడు గ్రామ అభి వృద్ధికి తోడ్పాటునందించేందుకు ప్రతి ఒక్కరు ఎంపీ అభ్యర్థి లావు, ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు ఓటువేసి గెలిపించాలని యరపతినేని విజ్ఞప్తిచేశారు. జానపాడు గ్రామ అభివృద్ధికి టీడీపీ హయాంలో ఎన్నో చేశామన్నారు. ఈసందర్భంగా పార్టీ శ్రేణులు గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పలువురు వైసీపీ నేతలు టీడీపీలో చేశారు. కార్యక్రమంలో డాక్టర్ వన్నం నాగమల్లికార్జునరావు, గండికోట వెంకటేశ్వర్లు, చింతలపూడి రామ్మూర్తి, రమేష్, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.



యరపతినేని సమక్షంలో కేశానుపల్లిలో టీడీపీ కండువా కప్పుకున్న ముస్లింలు

యరపతినేనితోనే ముస్లింలకు న్యాయం

దాచేపల్లి, ఏప్రిల్ 6: ముస్లింలకు రాజకీయ, సామాజిక రంగాలలో న్యాయం జరిగేది మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావుతోనేనని ముస్లిం నేత షేక్ జాని అన్నారు. మండలంలోని కేశానుపల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి జరిగిన ఇఫ్తార్ విందులో గ్రామానికి చెందిన 20 కుటుంబాలు టీడీపీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో మోమిన్ బాజి, గరికపాటి సైదయ్య, వెంకన్న, షేక్ నజీబ్, మోమిన్ సాదిక్, షేక్ బాజి, గొంది సీతారామయ్య, మంచి పిచ్చయ్య, సజ్జల నరేంద్ర, తదితరులున్నారు. ముస్లింలను ప్రతి ఏటా హజ్‌యాత్రకు పంపించే మంచి మనిషి యరపతినేని శ్రీనివాసరావు అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అంతరాష్ట్ర చెక్‌పోస్టు వద్ద ఏఎస్పీ తనిఖీ

విజయపురిసౌత్, ఏప్రిల్ 6: నాగార్జున సాగర్ అంతరాష్ట్ర చెక్‌పోస్టును శనివారం అడిషనల్ ఎస్పీ ఏఆర్ శ్రీరామచంద్రరాజు తనిఖీ చేశారు. ఈసందర్భంగా సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. మద్యం, పరిమితికి మించి నగదు రవాణా జరగకుండా చూడాల న్నారు. అప్రమత్తంగా ఉంటూ వాహనాల తనిఖీ జరపాలన్నారు. ప్రజలు పోలీసులకు సహకరించాలన్నారు. ఆయన వెంట మాచర్ల పట్టణ సీఐ శరత్ బాబు, ఎస్ఐ గోపాల్, విజయపురిసౌత్ ఎస్ఐ కొండారెడ్డి ఉన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం

కారంపూడి, ఏప్రిల్ 6: మండలంలోని భట్టువారిపల్లికి చెందిన కూరపాటి సీతారావమ్మ అనే వృద్ధురాలు అనారోగ్య కారణాలతో మరణించింది. శనివారం విషయం తెలుసుకున్న టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు గ్రామానికి చేరుకొని కూటమి అభ్యర్థులు లావు శ్రీకృష్ణదేవరాయలు, జూలకంటి బ్రహ్మారెడ్డి, జనసేన పార్టీ సమన్వయకర్త బూసా రామాంజినేయులు ఆదేశాల మేరకు మట్టి ఖర్చుల నిమిత్తం రూ.15 వేలు అందించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు ఉన్నం లక్ష్మీనారాయణ, మాజీ ఎంపీపీ జాస్తి గంగారావు, చిన్నం హేమంత్‌కుమార్, సొంగ యేగయ్య తదితరులు పాల్గొన్నారు.



తుమ్మకోట ఎన్నికల ప్రచారంలో జూలకంటి బ్రహ్మారెడ్డి

తుమ్మకోట ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటా

- మాచర్ల నియోజకవర్గ కూటమి అభ్యర్థి బ్రహ్మారెడ్డి

రెంటచింతల, ఏప్రిల్ 6: సైనికుల్లా పార్టీకి పనిచేసే తుమ్మకోట గ్రామస్తులకు తన గొందిలో ప్రాణం ఉన్నంత వరకు రుణపడి ఉంటానని, జీవితంలో వారిని విస్మరించనని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. శనివారం రాత్రి గ్రామంలో ఆయన ప్రచారం చేశారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికి నుదుట తిలకందిద్ది గ్రామంలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ 1999 అక్టోబర్ 5వ తేదీన తన తల్లి దుర్గాంబ ఎమ్మెల్యేగా గెలవడంలో గ్రామస్థుల కృషి మరువలేనిదన్నారు. నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్ది ప్రతి ఒక్కరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్నారు. కార్యక్రమంలో నరసింహారావు, మాదవరావు, లింగా పున్నారావు, బ్రహ్మం, పఠాన్, జాన్‌పీరా, ఆలేటి చిన లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ యోహాన్, సైదారావు, సతీష్, టీడీపీ మండల అధ్యక్షుడు అబ్బిరెడ్డి, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు సుమంత్‌రెడ్డి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మంచి చేద్దామని వచ్చాం.. ఆశీర్వదించండి

మాచర్లటౌన్ : నియోజకవర్గ ప్రజలకు మంచి చేయాలనే సదుద్దేశంతో వచ్చాం.. ఆశీర్వదించండి అని టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి కూటమి మాచర్ల నియోజకవర్గ అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి సతీమణి శోభారాణి కోరారు. పట్టణంలోని 10వ వార్డులో శనివారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి సూపర్ 6 పథకాలను వివరించారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలుకరిస్తూ ముందుకు సాగారు. మహిళలు ఆమెకు ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు కొమెర దుర్గారావు, శివారెడ్డి, పులుసు రఘునాథరెడ్డి, సంభోజు వేణు, మంజుల అంజి, కొమెర అనంతరాములు, మల్లెల శివ, శ్రీనివాసచారి తదితరులు పాల్గొన్నారు.

దుర్గిలో బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారంటీ

దుర్గి, ఏప్రిల్ 6: మండల కేంద్రమైన దుర్గి, మంగాపురంతండాలో శనివారం టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి ఆదేశాల మేరకు కూటమి నేతలు బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి సూపర్ 6 పథకాలను వివరించారు. రానున్న ఎన్నికల్లో లావు శ్రీకృష్ణ దేవరాయలు, జూలకంటి బ్రహ్మారెడ్డిలను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ఘనంగా నేతి వెంకన్న స్వామి తిరునాళ్ల

రాజుపాలెం, ఏప్రిల్ 6: మండలంలోని దేవరంపాడు కొండపై కొలువై, పల్నాటి తిరుమలగా పేరుగాంచిన నేతి వెంకన్నస్వామి నాలుగవ శనివారం తిరునాళ్లను ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారిని దర్శించు కొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ఇసుకాసురుడు శంకరరావు

- అంబోతు రాంబాబును చిత్తుగా ఓడించండి
- క్రోసూరు, సత్తెనపల్లి ప్రజాగళం సభల్లో చంద్రబాబు



క్రోసూరు/సత్తెనపల్లి, ఏప్రిల్ 6: సత్తెనపల్లి ఎమ్మెల్యే, మంత్రి అంబటి రాంబాబు, పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావులపై చంద్రబాబు ధ్వజమెత్తారు. క్రోసూరు, సత్తెనపల్లి ప్రజాగళం సభల్లో వారి అవినీతిని తూర్పారపట్టారు. క్రోసూరు సభలో పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావుపై చంద్రబాబు ధ్వజమెత్తారు. నియోజకవర్గం పేరు చెప్పగానే ఇసుకాసురుడు శంకరరావు గుర్తుకొస్తాడని ఆగ్రహం వ్యక్తంచేశారు. రిటైల్‌గా ఇసుక దోపిడీకి పాల్పడతారని తాను భావించానని, అయితే హోల్ సేల్‌గా దోపిడీ చేసి బందిపోటు మాదిరిగా మారాడన్నారు. కృష్ణానదిలోనే ఏకంగా ఇసుక దోపిడీ కోసం రోడ్డు వేశారంటే వీళ్ల బరితెగింపు ఏస్థాయిలో ఉందో ఊహించవచ్చన్నారు. శంకరరావు ఇసుక దోపిడీ చేసి జగన్‌కి ఇస్తున్నాడన్నారు. ఆయన ఇసుక కోసం తవ్వించిన గోతుల్లో 12 మందిపడి చనిపోయారన్నారు. ఇసుక మాఫియాపై ఉక్కుపాదం మోపి అణగదొక్కుతానని హెచ్చరించారు. అమరావతికి అన్యాయం జరుగుతుంటే ఇసుకాసురుడు శంకరరావు ఒక్కరోజు కూడా మాట్లాడలేద న్నారు. శంకరరావు 300 ఎకరాలు కొని దానిని ఇళ్ల పట్టాల కోసం ప్రభుత్వానికి ఇచ్చి రూ.వందల కోట్లు వెనకేసు కున్నాడని ఆరోపించారు. తెలంగాణ మద్యం తెచ్చి అమ్మిస్తున్నాడన్నారు. జగన్ ఒక మాయల పకీర్ అయితే శంకరరావు లాంటి వాళ్లు చోటా పకీర్లుగా తయారయ్యారన్నారు. ఆయన కొడుకు కూడా ఈ మధ్య హడావిడి చేస్తున్నాడన్నారు. గెలిస్తే టీడీపీలోకి వస్తానని సంకేతా లిస్తున్నాడ న్నారు. తమ్ముళ్ల జోలికి వస్తే ఊరుకోనని భవిష్యత్తులో వడ్డీతో సహా చెల్లిస్తానని శంకరరావును హెచ్చరించారు.



సత్తెనపల్లిలో సభకు హాజరైన జనం

అంబోతు రాంబాబు..

సత్తెనపల్లి సభలో రాంబాబును అంబోతు రాంబాబు అని అభివర్ణించారు. ఇరిగేషన్ మంత్రి అయిన ఆయనకు రాష్ట్రంలో ఎన్ని నదులు, ఎన్ని ప్రాజెక్టులు ఉన్నాయో కూడా తెలియదన్నారు. కనీసం సత్తెనపల్లిలో కాలువల్లో పూడిక తీయించడా అని ప్రశ్నించారు. ఆయనకు పదవి ఇచ్చింది తనను, పవన్‌కల్యాణ్ తిట్టడానికేనని చెప్పారు. నడి బజారులో ప్రజలు నీలదీసేరోజులు దగ్గర్లో ఉన్నాయన్నారు. సంక్రాంతి సంబరాల పేరుతో పింఛన్‌దారుల నుంచి అక్రమంగా డబ్బు వసులు చేశారని ఆరోపించారు. బీసీ యువకుడు చనిపోతే రూ.5 లక్షల నష్ట పరిహారంలో 50 శాతం వాటా అడిగారని తెలిపారు. వైసీపీ కార్యకర్తలు అక్రమ మైనింగ్ చేస్తున్నారని మంత్రిపైనే కోర్టుకు వెళ్లారన్నారు. మంత్రికి సీటు ఇవ్వొద్దని ఆ పార్టీలో వారే కోరారని అలాంటి అంబటిని చిత్తుచిత్తుగా ఓడించాలన్నారు.

నమాజ్ కోసం ప్రసంగం నిలుపుదల ..

క్రోసూరు సభలో చంద్రబాబు ప్రసంగిస్తున్న సమయంలో నమాజ్ ప్రారంభమైంది. దీంతో చంద్రబాబు తన ప్రసంగాన్ని రెండు సార్లు ఆపారు. ఆయన కూడా టోపి ధరించి మైకులో ప్రార్థన వింటూ ప్రార్థనలో పాల్గొన్నారు. నమాజ్ పూర్తిగా అయిపోయిన తర్వాత మళ్లీ ప్రసంగం ప్రారంభించారు. ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్ కోటా అమలు చేస్తామని ప్రకటించారు. రంజాన్ కానుక ఇవ్వగా జగన్ వచ్చి వాటిని తీసేశారన్నారు. ముస్లింలపై దాడులుచేయిస్తున్నాడని చెప్పారు ముస్లింల బురకాలు లాగే స్థితికి వైసీపీ మూకలు వచ్చాయంటే పరిస్థితి ఏస్థాయికి దిగజారిందో గ్రహించాలన్నారు. ముస్లింలకు చంద్రబాబు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఎన్డీయేలో టీడీపీ ఉన్నా ఏ ముస్లిం సోదరుడికి అన్యాయం జరగదని చంద్రబాబు హామీ ఇచ్చారు.

చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలి : ప్రవీణ్, శ్రీధర్

క్రోసూరు సభలో పెదకూరపాడు అభ్యర్థి భాష్యం ప్రవీణ్ మాట్లాడుతూ ప్రజాగళంతో పెదకూరపాడు దద్దరిల్లుతోం దన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల మీద దాడులు ఆగాలంటే చంద్రబాబు మళ్లీ సీఎం కావాలన్నారు. నియోజకవర్గంలో ఇసుకాసురుడు దెబ్బకి నాశనమైన రోడ్లను బాగు చేసుకోవాలన్నారు. రోడ్లు, డ్రెయినేజి, నీటి సదుపాయాలను మెరుగుపరిచే బాధ్యత తీసుకుంటానన్నారు. కొమ్మాలపాటి శ్రీధర్ మాట్లాడుతూ అమరావతిని రక్షించడానికి చంద్రబాబు మళ్లీ వస్తారన్నారు. సభకు వచ్చిన ఒక్కొకరు ఒక సిక్స్ కొడితే నంబూరు శంకరరావ్ అడ్రస్ లేకుండా పోతాడన్నారు. భాష్యం ప్రవీణ్‌ను తిరుగులేని మెజారిటీతో గెలిపించుకుంటామన్నారు.

పెదకూరపాడుకు వరాలు..

పెదకూరపాడు, అచ్చంపేటలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. అమరావతి అమరేశ్వర స్వామి దేవాలయానికి నిధులు కేటాయిస్తే వైసీపీ పాలకులు అభివృద్ధిని విస్మరించారన్నారు. ఈ అలయాన్ని తాను అభివృద్ధి చేస్తానన్నారు. అంబడిపూడి సహా ఉన్న లిఫ్టులకు మరమ్మతులు చేసి వినియోగంలోకి తేస్తామనానరు. రెండు బటన్లునొక్కి ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరా యలు, ఎమ్మెల్యే అభ్యర్థి భాష్యం ప్రవీణ్‌లను గెలిపించాలన్నారు.

చంద్రబాబును ముఖ్యమంత్రిని చేద్దాం ..

రాష్ట్రాభివృద్ధి జరగాలన్నా, అమరావతి రాజధానిగా కొనసాగాలన్నా టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడను ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన తక్షణ అవసరం ఎంతైనా ఉందని సత్తెనపల్లి కూటమి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందని, ఇటువంటి పరిస్థితుల్లో మళ్లీ రాష్ట్రాన్ని గాడిన పెట్టాలంటే ఒక్క చంద్రబాబునాయుడి ద్వారానే సాధ్యమవుతుందన్నారు. అది జరగాలంటే ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు తీరుప ద్వారా వైసీపీని ఓడించి సైకో ముఖ్యమంత్రిని ఇంటికి సాగనంపాలని, కూటమి పార్టీ అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలన్నారు.





సత్తెనపల్లిలో బాబు ప్రజాగళం రోడ్ షోలో చంద్రబాబుకి అభివాదం తెలుపుతున్న మహిళలు, షాపులపై నిల్చుని ప్రసంగం వింటున్న టీడీపీ శ్రేణులు



పెదకూరపాడు మండలం నుంచి బైక్ ర్యాలీగా వెళ్తున్న టీడీపీ శ్రేణులు

ప్రభంజనంగా ప్రజాగళంకు...

- భారీగా వెళ్ళిన టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు

అచ్చంపేట, ఏప్రిల్ 6: అచ్చంపేట మండలం నుంచి శనివారం క్రోసూరులో జరిగే ప్రజాగలం రోడ్ షోకు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వెళ్ళారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లు ద్వారా ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు రెట్టించిన ఉత్సాహంతో నినాదాలు చేస్తూ వెళ్ళారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి ప్రజాగళంకు తరలివెళ్లారు.

పెదకూరపాడు: పెదకూరపాడు మండలం నుంచి తెలుగు యువత ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనాలతో ర్యాలీగా సభా ప్రాంగణానికి చేరుకున్నారు. ద్విచక్ర వాహనాలు, కార్లు, బస్సుల్లో యువత, మహిళలు అధిక సంఖ్యలో తరలి వెళ్ళారు. చంద్రబాబు నాయుడు మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ చేసిన త్యాగానికి అధికారంలోకి వచ్చిన వెంటనే ఎమ్మెల్సీ పదవి ఇస్తామని చెప్పటంతో సభా ప్రాంగణం చప్పట్లతో, ఈలలతో మారు మోగింది. ఎన్నడూ లేని విధంగా ఈ సభ సక్సెస్ కావటంతో ఎమ్మెల్యే అభ్యర్థి భాష్యం ప్రవీణ్ అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. పెదకూరపాడులో టీడీపీ విజయమే లక్ష్యంగా లక్ష్యంగా పూర్తి సహకారాన్ని అందిస్తానని కొమ్మాలపాటి శ్రీధర్ మన్నారు.

అమరావతి: క్రోసూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు నిర్వహించిన ప్రజాగళం సభకు మండల పరిధి గ్రామాల నుండి తెలుగుదేశం, జనసేన, బిజేపీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు.

తరలి వచ్చిన సత్తెనపల్లి నియోజకవర్గం

సత్తెనపల్లి, ఏప్రిల్ 6 : టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు సత్తెనపల్లిలో నిర్వహించిన సభకు నియోజక వర్గానికి చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు నియోజక వర్గ అభివృద్ధి కన్నా లక్ష్మీనారాయణ నాయకత్వంలో వేలాదిగా తరలి వచ్చారు. నకరికల్లు మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు నాగోతు శౌరయ్య, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కనుమూరి బాజీ చౌదరి, నకరికల్లు మండలానికి చెందిన పలువురు టీడీపీ నేతల ఆధ్వర్యంలో, రాజుపాలెం మండలం నుంచి మండల పార్టీ అధ్యక్షుడు పల్లపాటి పెద్దిరాజు, నాయకులు నర్రా బాబూరావు, గుత్తా వెంకటరావు, అంకాళ్ళ ప్రభుదాసు, డాక్టర్ వడ్డెంపూడి పవన్ కుమార్, జనసేన మండల అధ్యక్షులు తోట నరసయ్య, పూజల వెంకట కోటయ్యల ఆధ్వర్యంలో ఆయా గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ముప్పాళ్ళ మండల పార్టీ అధ్యక్షులు బత్తుల నాగేశ్వరరావు, రావిపాటి మధుబాబు, గోగినేని కోటేశ్వరరావు, గంగారామ్ కాశిం, రావిపాటి దేవేందరరావు తదితరుల నాయకత్వంలో, సత్తెనపల్లి మండల పార్టీ అధ్యక్షులు ఆళ్ళ అమరేశ్వరరావు, నాయకులు మక్కపాటి రామచంద్రరరావు, ఆళ్ళ సాంబయ్య, కొనికినేని సత్యనారాయణ, పాకాలపాడు కోటిరెడ్డి, గద్దె అప్పారావు, లగడపాటి గజానన, తౌరటి వెంకటరావు, బత్తుల వెంకట స్వామిల నాయకత్వంలో పట్టణంలో సయ్యద్ మాబూ, ఎలినేడి రామస్వామి, ఆతుకూరి నాగేశ్వరరావు, కటకం రామకృష్ణ, మారెళ్ళ మల్లేశ్వరరావు, రాంబో బుడే, సయ్యద్ పెద కరిముల్లా, వడ్డవల్లి వలి యూత్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. జనసేన ముప్పాళ్ళ మండల అధ్యక్షులు శిరిగిరి పవన్ కుమార్, జనసేన నాయకులు శిరిగిరి శ్రీనివాసరావు, శిరిగిరి మణికంఠ, తవిటి భవన్నారాయణ, బీజేపీ అధ్యక్షుడు కట్టా శంకరరావు, చందోలు మల్లిఖార్జునరావు, సత్తెనపల్లి నియోజక వర్గానికి చెందిన పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సభకు తరలి వచ్చారు. ఐక్యంగా కూటమి నేతలు, కార్యకర్తలు, అభిమానులు సభలో పాల్గొనటం కన్పించింది.

మాజీ సర్పంచ్ నిమ్మగడ్డ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

సత్తెనపల్లి రూరల్: ప్రజాగళం రోడ్ షో పాల్గొనేందుకు మండలంలోని ఫణిదం గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు గ్రామ మాజీ సర్పంచ్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనాలతో తరలివెళ్లారు. ర్యాలీని నిమ్మగడ్డ జెండా ఊపి ప్రారంభించారు.

పాముకాటుతో సీపీఎం నేత మృతి

సత్తెనపల్లి రూరల్, ఏప్రిల్ 6 : మండలంలోని కందులవారిపాలెం గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నేత భగ్గి వెంకటేశ్వర్లు(69) పాము కాటుకుగురై మృతి చెందాడు. శనివారం వెంకటేశ్వర్లు మృత దేహాన్ని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు అనుముల లక్ష్మీశ్వరరెడ్డితోపాటు సీపీఎం నేతలు పలువురు సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. లక్ష్మీశ్వర రెడ్డి మాట్లాడుతూ రైతు ఉద్యమ నేతగా, కమ్యూనిస్టు భావజాలానికి అంకితమైన గొప్ప వ్యక్తి వెంకటేశ్వర్లు చివరికంటీ ఉన్నారన్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి జే.భరత్, గ్రామశాఖ కార్య దర్శి చలువాది లక్ష్మీనారాయణ, పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

వేమవరం ఉప సర్పంచ్ రాజీనామా

మాచవరం, ఏప్రిల్ 6: వేమవరం ఉపసర్పంచ్ గాదె కనకారెడ్డి తన పదవికి రాజీనామా చేసి, ఆ పత్రాన్ని శనివారం ఎంపీడీవో సురేష్‌కు అందజేశారు. వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేసినట్లు ఆ పత్రంలో కనకారెడ్డి పేర్కొన్నారు. తన రాజీనామా పత్రాన్ని ఆమోదింపజేయవలసిందిగా ఎంపీడీవోను కోరారు. ఉన్నతాధికారులకు పంపించి ఆమోదం అయ్యేలా చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో తెలిపారు. కార్యక్రమంలో ఈవోఆర్డీ వెంగళరావు, జడ్పీటీసీ శివయాదవ్, పెరుగు రోశయ్య, దొండేటి కృష్ణారెడ్డి, గుర్రం గురవారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలి

సత్తెనపల్లి, ఏప్రిల్ 6: పట్టణానికి చెందిన విలేకరి చిట్టిబాబుపై దాడి చేసిన సంఘటనలో వైసీపీ నాయకులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ కింద కేసు నమోదు చేయాలని జై భీమ్ భారత్ పార్టీ సత్తెనపల్లి అభ్యర్థి జొన్నలగడ్డ విజయకుమార్ కోరారు. శనివారం నందిగం చిట్టిబాబు నివాస గృహనికి వెళ్లి ఆయనను పరామర్శించారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

గురజాలటౌన్, ఏప్రిల్ 6: గురజాల - పులిపాడు మార్గంలోని జాతీయ రహదారిపై 33కేవీ ఫీడర్ విద్యుత్ లైన్లు మార్పు నిమిత్తం ఆదివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ మస్తాన్‌వలి తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

చేపల వేటకు వెళ్లి మత్స్యకారుడు మృతి

విజయపురిసౌత్, ఏప్రిల్ 6: చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తూ కృష్ణానదిలో పడి మత్స్యకారుడు మృతిచెందిన సంఘటన మాచర్ల మండలం విజయపురిసౌత్‌లో చోటుచేసుకుంది. విజయపురిసౌత్‌కు చెందిన బొంద తాతారావు (57) ప్రతి రోజూ చేపలవేట కోసం అనుపునకు వెళ్తుంటాడు. ఈనెల 3న తెల్లవారుజామున 5 గంటల ప్రాంతంలో చేపల వేటకు వెళ్లి ఇంటికి తిరిగిరాలేదు. దీంతో కుటుంబసభ్యులు అనుపు వద్దకు వెళ్లి చూడగా పుట్టి ఒడ్డున ఉండడాన్ని గుర్తించారు. గజ ఈతగాళ్ల సాయంతో నదిలో వెతికించారు. శుక్రవారం సాయంత్రం స్నానాలఘాట్ వద్ద తాతారావు మృతదేహాన్ని గుర్తించారు. చేపల వల వేస్తూ ప్రమాదవశాత్తూ వలతో పాటు నీటిలో పడి మృతి చెంది ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. మృతుడు భార్య కొండమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

వలంటీర్ల రాజీనామాలు తిరస్కరణ

రెంటచింతల,ఏప్రిల్ 6 : మండలంలోని 11 గ్రామాల్లో వలంటీర్ల రాజీనామాలను తిరస్కరించినట్లు ఎంపీడీవో పెదప్రోలు శంకరరావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 269 మంది సమర్పించిన రాజీనామాలను ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు ఆమోదించలేదన్నారు. ప్రతి వలంటీర్ ప్రభుత్వం నుంచి తీసుకున్న సెల్‌ఫోన్, సిమ్, బయోమెట్రిక్ డివైస్‌లను సమర్పించిన తర్వాతనే రాజీనామాలను ఆమోదిస్తామని స్పష్టం చేశారు.

వైసీపీకి మాశెట్టి రాజీనామా

దాచేపల్లి, ఏప్రిల్ 6: వైసీపీ వాణిజ్య విభాగం జోనల్ అధ్యక్షుడు మాశెట్టి వెంకటేశ్వర్లు(బుజ్జి) తనపదవికి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. శనివారం పల్నాడులో జరుగుతున్న ప్రజాగళం సభలో చంద్రబాబునాయుడు సమక్షంలో ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తితో పాటు తానూ టీడీపీలో చేరుతున్నట్లు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

12 మంది వలంటీర్లు రాజీనామా

మాచర్ల రూరల్, ఏప్రిల్ 6: మండలంలోని నాగులవరం పంచాయతీ పరిధిలోని 12 మంది వలంటీర్లు శనివారం తమ విధులకు రాజీనామా చేశారు. ఈమేరకు రాజీనామా పత్రాలను పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సరోజినిదేవికి అందించారు.

టార్గెట్ పూర్తి చేయకపోతే కఠిన చర్యలు

- 2024-25లో 2.10 లక్షల పనిదినాలు పూర్తిచేయాలి
- ఫీల్డ్ అసిస్టెంట్లు పార్టీలకు అతీతంగా పనిచేయాలి
- డ్వామా పీడీ జోసఫ్‌కుమార్ ఆదేశం

మాచవరం, ఏప్రిల్ 6: ఈ ఆర్థిక సంవత్సరం(2024-25)లో ఇచ్చిన టార్గెట్ పని దినాలను పూర్తిచేయకపోతే కఠినచర్యలు తీసుకుంటామని డ్వామా పీడీ జోసఫ్‌కుమార్ ఉపాధిహామీ సిబ్బందిని హెచ్చరించారు. శనివారం మాచవరం మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ ఏడాది 2.10 లక్షల పనిదినాల టార్గెట్ ఉందని, వాటిపి తప్పనిసరిగా పూర్తిచేయాలని ఆదేశించారు. ముఖ్యంగా ఎస్సీ ఎస్టీలకు ఎక్కువ పనిదినాలు కల్పించాలన్నారు. ఇంకా ఎవరైనా కూలీ పనులకు వచ్చేవారుంటే గుర్తించి వారికి జాబ్‌కార్డులు అందజేయాలన్నారు. వేసవి నేపథ్యంలో వడగాడ్పుల నుంచి రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. పని ప్రదేశాలలో తాగునీరు, టెంట్లు, మజ్జిగ ప్యాకెట్లు ఏర్పాట్లు చేసుకోవాలని ఫీల్డ్‌అసిస్టెంట్లను ఆదేశించారు. కొన్ని గ్రామాల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు పార్టీలతో సంబంధాలు పెట్టుకొని వ్యవహరిస్తున్నట్లు మా దృష్టికి వచ్చిందని, అలా ఎవరూ కూడా చేయకూడదని, పార్టీలకు అతీతంగా పనిచేయాలని సూచించారు. సమావేశంలో ఏడీపీ సురేంద్ర, ఎంపీడీవో సురేష్, ఈవోఆర్డీ వెంగళరావు, ఏపీవో వెంకటేశ్వర్లు, ఉపాధి హామీ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.



ఉపాధి హామీ పథకంపై సమీక్ష నిర్వహిస్తున్న డ్వామా పీడీ జోసఫ్‌కుమార్

కన్నా, లావులను గెలిపించండి

సత్తెనపల్లి, ఏప్రిల్ 6: రానున్న ఎన్నికల్లో సత్తెనపల్లి కూటమి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ, నరసరావుపేట ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవ రాయులను గెలిపించాలని టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శనివారం రాత్రి తాలుకా సెంటర్‌లో జరిగిన ప్రజాగళం సభలో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే అమరావతి రాజధానిగా కొనసాగుతుందని, రాష్ట్ర అభివృద్ధి జరుగుందన్నారు. సైకో సీఎంను సాగనంపాలన్నారు. సత్తెనపల్లిలో అవినీతి మంత్రి అంబటి రాంబాబుకు బుద్ధి చెప్పాలన్నారు. సభలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కనుమూరి బాజిచౌదరి, టీడీపీ రాష్ట్ర నాయకులు సయ్యద్ మాబు, మన్నవ శారదదేవి. బీమినేని వందదేవి, పల్నాటి జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు నాగోతు శౌరయ్య, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త బొర్రా వెంకటప్పారావు, బీజేపీ నేత కట్ట శంకరావు, జనసేన నేత శిరిగిరి మణికంఠ, పల్లే మార్పురాజు నేతలు పలువురు మాట్లాడారు.

తాలూకా సెంటర్‌లో ఉద్రిక్తత

పట్టణంలోని తాలూకా సెంటర్‌లో ప్రజాగళం సభ వైపు కొంత మంది వైసీపీ కార్యకర్తలు ఉద్దేశ పూర్వకంగా వాహనాలకు జెండాలు కట్టుకొని ర్యాలీగా వచ్చి టీడీపీ కార్యకర్తలను రెచ్చగొట్టారు. దీంతో టీడీపీ, వైసీపీ కార్యకర్తల మధ్య ఘర్షణ జరిగింది. ఇరు వర్గాల వారిని పోలీసులు చెదరగొట్టారు. వైసీపీ కార్యకర్తలు వ్యవహరించిన తీరు పై టీడీపీ నాయకులు, కార్యకర్తలు మండి పడుతూ వారిని ప్రజాగళం సభ వద్ద నుంచి తరిమి కొట్టారు.

హింసను ప్రోత్సహిస్తున్న పిన్నెల్లి సోదరులు

- టీడీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం. ధారునాయక్

గుంటూరు, ఏప్రిల్ 6 : రానున్న ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలనే లక్ష్యంతో మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరులు హింసను ప్రోత్సహిస్తున్నారని టీడీపీ ఎస్టీసెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.ధారునాయక్ ఆరోపించారు. వెల్దుర్తి మండలం కొత్త పుల్లారెడ్డి గూడెంలో ఈ నెల 5న స్థానిక వైసీపీ నేతల దాడిలో తీవ్రంగా గాయపడి గుంటూరు జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్న ముడావత్ తులసి నాయక్‌ని శనివారం ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ధారునాయక్ మాట్లాడుతూ ఎమ్మెల్యే పిన్నెల్లి సోదరుల అరాచకాలు పరాకాష్టకు చేరాయన్నారు. అభివృద్ధి చేయటం చేతకానివారే ఇలాంటి చర్యలకు దిగుతారన్నారు. టీడీపీ కార్యకర్తలను దౌర్జన్యంచేసి, బెదిరించి వైసీపీ కండవాలుకప్పి పార్టీ మారుతున్నట్లు మాయ చేస్తున్నారని, ఎన్ని అరాచకాలు, మాయ చేసినా టీడీపీ విజయాన్ని అడ్డుకోలేన్నారు. సైకిల్ గుర్తు మీద ఓటు వేసి రాక్షస పాలనను అంతమొందిచడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.

ఇందిరా క్రాంతిపథం సీసీ సస్పెన్షన్

- శ్రీనిధి రుణాల గోల్‌మాల్‌పై కలెక్టర్ చర్యలు

ముప్పాళ్ళ ఏప్రిల్ 6: ముప్పాళ్ళ ఇందిరా క్రాంతిపథం సీసీ నాగమల్లేశ్వరావును కలెక్టర్ సస్పెండ్‌చేస్తూ జారీచేసిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మండలంలోని దమ్మాలపాడులో మూడు గ్రూపుల పొదుపు సంఘాల మహిళలు చెల్లించిన శ్రీనిధి రుణాల నగదును నాగమల్లేశ్వరరావు శ్రీనిధి అకౌంటుకు జమచేయకుండా సొంతానికి వాడుకున్నాడని గత ఏడాది డిసెంబరులో స్పందనలో కలెక్టర్‌కు ఫిర్యాదు అందింది. విచారణలో అక్రమాలు జరిగినట్లు తేలినప్పటికీ అధికార పార్టీ నేతలు, అధికారుల అండదండలతో సదరు సీసీపై ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఆయా గ్రూపు మహిళలు మళ్లీ కలెక్టర్ లోతేటి శివశంకర్‌ను కలిసి ఫిర్యాదు చేయడంతోపాటు ఆన్‌లైన్‌లో వివరాలను కలెక్టర్‌కు అందజేశారు. వాటిని పరిశీలించిన అనంతరం సీసీని సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీచేశారు. అయితే వెలుగుచూసిన అక్రమాలు మూడు గ్రూపులవేనని, లోతైన విచారణ చేపడితే మరిన్ని అక్రమాలు బయటకు వస్తాయని పొదుపు సంఘాల మహిళలు చెబుతున్నారు. ఈ విషయమై డీఆర్‌డీఏ పీడీ బాలునాయక్‌ను వివరణ కోరగా సీసీని సస్పెండ్ చేసిన మాట వాస్తవమేనని స్పష్టం చేశారు.

పల్నాడు వార్తలు

టీడీపీ తోనే బీసీల అభ్యున్నతి : లీలావతి



సభలో మాట్లాడుతున్న లీలావతి

కొచ్చెర్ల(ఈపూరు), ఏప్రిల్ 6: బీసీల అభ్యున్నతి టీడీపీకే సాధ్యమని టీడీపీ అభ్యర్థి జీవీ ఆంజనేయులు సతీమణి గోనుగుంట్ల లీలావతి అన్నా రు. మండలంలోని కొచ్చెర్ల గ్రామంలో జయహో బీసీ సభ నిర్వహించారు. కొండ్రముట్ల, కొచ్చెర్ల, బోడెపూడివారిపాలెం, అంగలూరు, వనికుంట, అగ్నిగుండాల, ఉప్పరపాలెం, ముప్పాళ్ళ, బొమ్మరాజుపల్లి గ్రామాల నుంచి భారీగా బీసీలు సభకు హాజరయ్యారు. ముఖ్యఅతిథిగా లీలావతి హాజరై మాట్లాడుతూ టీడీపీకి వెన్నెముక అయిన బీసీలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ఉపాధి కల్పించేది టీడీపీ ప్రభుత్వమేనన్నారు. టీడీపీ హయాంలో బీసీలకు రాయితీ రుణాలను వైసీపీ అధికారంలోకి వచ్చి రద్దు చేసిందన్నారు. అదే విధంగా బీసీలకు 50 సంవత్సరాలకే పింఛన్లు అందజేస్తామన్నారు. ఉన్నత విద్యకోసం విదేశాలకు వెళ్లే వారికి సాయం చేస్తామన్నారు. కార్యక్రమంలో బీసీ నాయకులు బైలడుగు రామయ్య, బచ్చనబోయిన సుబ్బారావు,సుబ్బరాయుడు, కొలగాని నందవీరప్రసాదు, కాటంకోటేశ్వరరావు, మేకల ఏడుకొండలు, పల్లెబోయిన సుబ్బారావు, కొలకలూరి బ్రహ్మం, తొగటి అంకారావు, బెల్లంకొండ సైదులు, చాపల మల్లయ్య, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు, మండల అధ్యక్షుడు తిరుమలశెట్టి బాలయ్య, ఐనాల కోటేశ్వరావు, తూమాటి రామకోటేశ్వరరావు, నర్రాకిశోర్, జనసేన నాయకులు శీలం నరసింహారావు, నిశ్శంకరరావు అంకారావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం పేరుతో పేదలను దోచుకున్న వైసీపీ

● మాజీ ఎమ్మెల్యే జీవీ తనయుడు హరీష్‌బాబు



గుర్రంవారిపాలెంలో మహిళలతో మాట్లాడుతున్న హరీష్‌బాబు

శావల్యాపురం, ఏప్రిల్ 6: సంక్షేమం పేరుతో పేదలను నిలువునా దోచు కున్న వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి కూటమికి ప్రజలంతా మద్దతుగా నిలవాలని టీడీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తనయుడు గోనుగుంట్ల హరీష్‌బాబు కోరారు. శంఖారావం కార్యక్రమంలో భాగంగా మండలంలోని ముండ్రువారిపాలెం, గుర్రంవారిపాలెం, కనమర్లపూడి గ్రామాల్లో శనివారం ఇంటింటికీ తిరిగి సూపర్‌సిక్స్ పథకాలను ప్రజలకు వివరించి కరపత్రాలు అందజేశారు. హరీష్‌బాబు మాట్లాడుతూ చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలతో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరగనుందని, మహిళలకు ఆర్థికభరోసా, యువతకు ఉద్యోగావకాశాలు, రైతులకు పంటల పెట్టుబడి సాయం చేకూరనుందన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం ఉమ్మడి కూటమిని, వినుకొండ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎంపీగా లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యేగా జీవీ ఆంజనేయులుని గెలిపించాలన్నారు. టీడీపీ మండలాధ్యక్షుడు గుంటూరు సాంబశివరావు, సీనియర్ నాయకులు యరమాసు కోటేశ్వరరావు, గడిపూడి విశ్వనాథం, గోరింట్ల హనుమంతరావు, గద్దె వీరమస్తాన్‌రావు, ఒత్తుల వెంకటేశ్వర్లు, గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గంజాయి, లిక్కర్, నగదు, ఉచితాల

అక్రమ రవాణాపై పటిష్ట నిఘా ఉంచాలి

● జిల్లా ఎన్నికల అధికారి శివశంకర్ లోతేటి



సమావేశంలో పాల్గొన్న జిల్లా ఎన్నికల అధికారి శివశంకర్ లోతేటి, ఎస్పీ బిందుమాధవ్

నరసరావుపేట రూరల్, ఏప్రిల్ 6: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు తరలించే గంజాయి, లిక్కర్, నగదు, ఉచితాల అక్రమ రవాణాపై పటిష్టమైన నిఘా ఉంచాలని జిల్లా ఎన్నికల అధికారి శివశంకర్ లోతేటి అధికారులకు సూచించారు. శనివారం రాష్ట్ర సచివాలయం నుంచి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, పోలీస్ సూపరింటెండెట్లు, పోలీస్ కమిషనర్లతో రాష్ట్ర ఎన్నికల అధికారి ముకేష్‌కుమార్ మీనా వీడియో కాన్ఫరెన్సు నిర్వహించి ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు చేస్తున్న ఏర్పాట్లను, తీసుకుంటున్న చర్యలను, ఎన్నికల ప్రవర్తనా నియమావళి పటిష్టంగా అమలుపర్చే తదితర అంశాలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ఎటువంటి హింసకు, రీపోలింగ్‌కు తావులేకుండా పటిష్టమైన భద్రతా చర్యలను చేపట్టాలన్నారు. గంజాయి, లిక్కర్, నగదు, ఉచితాల అక్రమ రవాణాపై పటిష్టమైన నిఘా ఉంచాలని, రాష్ట్రాల సరిహద్దులు, జిల్లాల సరిహద్దుల్లో ఉండే చెక్ పోస్ట్‌లో నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు. భారత ఎన్నికల సంఘం రాష్ట్రానికి ముగ్గురు ప్రత్యేక పరిశీలకులను నియమించిందని, వీరు నేరుగా ప్రధాన ఎన్నికల కమిషనర్ నేతృత్వంలో పనిచేస్తుంటారన్నారు. ఈ కార్యక్రమానికి పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి నరసరావుపేట కలెక్టర్ కార్యాలయంలోని ఎస్సార్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి పాల్గొన్నారు. వలంటీర్లు జిల్లాలో 304 మంది స్వచ్ఛందంగా విధులు నుంచి తొలిగారని అదేవిధంగా రెగ్యులర్ ఎంప్లా యిస్ మీద అవసరమైన చర్యలు తీసుకున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ బిందుమాధవ్, జేసీ ఏ శ్యాంప్రసాద్, డీఆర్వో వినాయకం, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బార్ అసోషియేషన్ అధ్యక్షుడిగా నాయుడు



నూతనంగా ఎన్నికైన బార్ అసోషియేషన్ సభ్యులు

వినుకొండ టౌన్, ఏప్రిల్ 6: వినుకొండ బార్ అసోషియేషన్ అధ్యక్షుడిగా కేఎస్ఎన్‌వీఎస్ నాయుడు గంధం హరిప్రసాద్‌పై 20ఓట్లు మెజారిటీతో గెలుపొందారు. వినుకొండ బార్ అసోషియేషన్ ఎన్నికలు శనివారం రసవత్తరంగా జరిగాయి. సెక్రటరీగా పఠాన్ గౌస్ మొహుద్దీన్‌ఖాన్ శ్రీనునాయక్‌పై 35ఓట్లుతో, వైస్ ప్రెసిడెంట్‌గా గాలి నాగరాజు తలారి ఆంజనేయులుపై 20ఓట్లుతో, జాయింట్ సెక్రటరీగా యలవర్తి శ్రీనివాసరావు, శేఖర్‌బాబుపై 16ఓట్లుతో, ట్రెజరర్‌గా చీమకుర్తి బ్రహ్మం చిరంజీవిపై 16ఓట్లు మెజారిటీలతో గెలుపొందినట్లు ఎన్నికల అధికారి మారెళ్ళ సీతారామాంజనేయులు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు వెంకిరెడ్డి రామకోటేశ్వరరావు, సైదారావు, హనుమంతరావు, జ్ఞానేశ్వరరావు, మూర్తి, గోపీనాద్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఏఎంరెడ్డి ఫార్మసీ కళాశాలలో జాతీయస్థాయి సదస్సు

నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 6: ఏఎంరెడ్డి ఫార్మసీ కళాశాలలో జాతీయస్థాయి ఫార్మసీ సదస్సు శనివారం జరిగింది. ఇన్సిల్కో మెథడ్స్ ఫర్ డ్రగ్ డిజైన్, డిస్కవరి అనే అంశంపై జాతీయస్థాయి సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ నైపర్ డిపార్టుమెంట్ ఆఫ్ బయాలజికల్ సైన్సెస్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జీ చంద్రయ్య మాట్లాడుతూ భారతదేశం ఎంతో అభివృద్ధి చెందుతుందని, మరెన్నో అవకాశాలు ఉన్నాయన్నారు. వాటిని వినియోగించుట కోసం జ్ఞానాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కళాశాల కార్యదర్శి అట్లూరి శాంతి శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపాల్ భార్గవ్ భూషణ్‌రావు ప్రసంగించారు. కార్యక్రమంలో బాపట్ల ఫార్మసీ కళాశాల ఫార్మస్యూటిక్స్ విభాగాధిపతి వి.సాయి కిషోర్, ఏఎంరెడ్డి కళాశాల డీన్ ఎం లక్ష్మీ సురేఖ, కిరణ్, గుంటూరు, ప్రకాశం, కృష్ణా జిల్లాల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు.

టీడీపీలోకి భారీ చేరికలు

● లావు, చదలవాడ, జీవీ, మక్కెన సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్న వైసీపీకి చెందిన కుటుంబాలవారు



ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణ దేవరాయలు సమక్షంలో టీడీపీలో చేరుతున్న నాయకులు

వినుకొండ, ఏప్రిల్ 6: నియోజకవర్గంలోని నూజెండ్ల మండలంలోని మారెళ్లవారిపాలెం, తలార్లపల్లి గ్రామాలకు చెందిన 50 కుటుంబాలు అధికార వైసీపీ నుంచి శనివారం టీడీపీ తీర్థం పుచ్చుకొన్నాయి. పార్టీలో చేరిన వారికి మాజీ ఎమ్మెల్యేలు జీవీ ఆంజనేయులు, మక్కెన మలికార్జునరావులు పార్టీకండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. జీవీ, మక్కెనలు మాట్లాడుతూ ఓటమి కళ్ళముందే కనిపిస్తున్నా తమదే పైచేయంటూ జగన్ పెయిడ్ సర్వేలతో వైసీపీని కాపాడుకొనే పనిలో పడ్డారన్నారు. రాష్ట్రంలో కూటమి గెలుపు పవనాలు బలంగా వీస్తున్నాయని, అధికారపార్టీ నుంచి టీడీపీలోకి వలసలు పెరగడంతో డబ్బులిచ్చి అనుకూల మీడియాతో తమదే విజయమని ప్రగల్భాలు పలుకుతున్నారన్నారు. ఎన్నికల నాటికి వైసీపీలో ఎంతమంది మిగులుతారోనని, ఎన్నికల తర్వాత పార్టీ ఉంటుందో లేదోనని వైసీపీ కార్యకర్తలంతా అయోమయంలో పడ్డారన్నారు.

కనమర్లపూడిలో 20 కుటుంబాలు..

కనమర్లపూడి(శావల్యాపురం), ఏప్రిల్ 6: మండలంలోని కనమర్లపూడిలో వైసీపీకి చెందిన 20 బీసీ కుటుంబాల వారు జీవీ ఆంజనేయులు సమక్షంలో శనివారం టీడీపీలోకి చేరారు. వినుకొండలోని టీడీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యేలు జీవీ, మక్కెన మల్లికార్జునరావులు కొత్తగా పార్టీలోకి చేరినవారికి టీడీపీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. బీసీకాలనీకి చెందిన వడియరాజులు ఒత్తుల వెంకట్రావు, ఏడుకొండలు, నరసింహారావు, రత్తయ్య, ఉప్పు ఏసుబాబు, వీరాంజనేయులు, బొత్తుల ఏసుబాబు, దేవళ్ళ పెదమస్తాన్, తమ్మిశెట్టి వీరాంజనేయులు, రెడ్డయ్య, తిరుపతి పోతురాజు తదితరులు టీడీపీ తీర్థం పుచ్చుకొన్నారు. టీడీపీ మండలాధ్యక్షుడు గుంటూరు సాంబశివరావు, నేతలు గోరింట్ల హనుమంతరావు, బోడెపూడి శంకర్, ప్రసాద్, వెంకటేశ్వర్లు, కాసరగడ్డ వెంకటరత్నం, సీనియర్ నేతలు యరమాసు కోటేశ్వరరావు, విశ్వనాథం, వీరమస్తాన్‌రావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యేలు జీవీ, మక్కెన

యాదవులందరూ టీడీపీలోనే : డాక్టర్ చదలవాడ

నరసరావుపేట రూరల్, ఏప్రిల్ 6: పల్నాడు జిల్లాలో వైసీపీ ఎంపీ అభ్యర్థి కులం పేరుతో యాదవులందరిని కట్టడి చేసే ప్రయ త్నం చేస్తున్నాడని కానీ జిల్లాలో యదవుల్లో సింహభాగం టీడీపీ తోనే కలసి నడిచేందుకు ఇష్టపడుతున్నారని డాక్టర్ చదలవాడ అరవిందబాబు తెలిపారు. నరసరావుపేట మండలం గోనెపూడిలో వైసీపీ ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్ గ్రామానికి చెందిన వారికి బలవంతంగా కండువా కప్పుతున్నారని ఆరోపించారు.

నరసరావుపేట టీడీపీ కార్యాలయంలో యాదవ సాధికార సమి తి సభ్యుడు కడియం కోటి సుబ్బారావు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కడియం కోటి సుబ్బారావు మాట్లాడుతూ.. అనిల్‌కుమార్ యాదవ్ ఎంపరాల నాగయ్య ఇంట్లో కూర్చుని అతని ఇంట్లో లేకపోయినా అతని కోసం వేచి చూసి అతను వచ్చాక బలవంతంగా వైసీపీ కండువా మెడలో వేశారన్నారు. కండువాలు బలవంతంగా మెడలో వేసినంత మాత్రాన యాద వులు లొంగిపోరన్నారు. ఎంపరాల నాగయ్య మళ్లీ డాక్టర్ చదల వాడ అరవిందబాబు, లావు శ్రీకృష్ణదేవరాయల సమక్షంలో గౌర వంగా టీడీపీ కండువా కప్పించుకున్నారని అన్నారు.

167-ఏ కొత్త అలైన్‌మెంట్ ప్రతిపాదన ప్రభుత్వం అంగీకరించలేదు

● పల్నాడు జిల్లా జేసీ శ్యామ్‌ప్రసాద్



సమావేశంలో మాట్లాడుతున్న జేసీ శ్యామ్ ప్రసాద్

నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 6 : నకరికల్లు నుంచి చీరాల ఓడ రేవు వరకు 167-ఏ హైవే కొత్త అలైన్‌మెంట్ ప్రతిపాదన ప్రభుత్వం అంగీక రించలేదని పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ ఏ శ్యామ్‌ప్రసాద్ అన్నా రు. శనివారం 167-ఏ నరసరావుపేట నుంచి చీరాల ఓడరేవు 35.200 కిలోమీటర్ల నుంచి 85.690 కిలో మీటర్ల వరకు రోడ్డు విస్తరణకు ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్‌పై రైతులు తెలియజేసిన అభ్యంతరాలపై నరసరావుపేట కలెక్టర్ కార్యాలయంలో రైతులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జేసీ శ్యామ్‌ప్రసాద్ మాట్లాడుతూ గతంలో కూడా పేపర్ నోటిఫికేషన్ ఇచ్చామని, రైతులు అభ్యంతరాలు చెప్పారని, ప్రజా ప్రతినిధులు ఎంపీ, ఎమ్మెల్యేలు అలైన్‌మెంట్ మార్చాలని కోరారన్నారు. దాని మీద కమిటీగా రెండు, మూడు ఎంపికలు పంపించామన్నారు. అభ్యంతరాలు, కమిటీ ఇచ్చిన సిఫార్సులు పరిగణలోకి తీసుకున్న తర్వాత రోడ్ ట్రాన్స్‌పోర్ట్ హైవే వారు 2022 జూలై 27 ఇచ్చిన అలైన్‌మెంట్ మార్పు కుదరదని చెప్పారన్నారు. చిన్న చిన్న మార్పులకు కూడా ఒప్పు కోలేదన్నారు. గంగన్నపాలెం, కోమటినేనివారిపాలెం వద్ద అండర్‌పాస్ ప్రొవిజన్ ఇచ్చి ఇబ్బం ది లేకుండా చేయమన్నారని అన్నారు. అలైన్ మెంట్ మారితే మనకు ఏమి ఇబ్బందిలేదని, కానీ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం దృష్ట్యా ఫిబ్రవరి 27న నోటిఫి కేషన్ ఇచ్చామని అన్నారు. దాని మీద రైతులు అభ్యంతరాలు తెలియజేశారన్నారు. ఆప్షన్ 2, 3 తీసుకోవాలని, నరసరావుపేట మున్సిపల్ అవుట్ సైడ్ లిమిట్స్‌కు వెళ్లాలని, లేఆవుట్‌లు ఉన్నాయని, నష్టపరిహారం రూ.2 కోట్లు ఇవ్వాలని, గంగన్నపాలెం - కోమటినేనివారిపాలెం వద్ద అభ్యంతరాలు తెలియజేశారన్నారు. అలైన్ మెంట్ మార్పు మా చేతిలో లేదని జేసీ తెలియజేశారు. ఆర్డీవో పీ సరోజని మాట్లాడుతూ ప్రభుత్వం విశాల ప్రయోజనాల దృష్ట్యా నిర్ణయం తీసుకుంటుందని, రైతులు సహరించాలని కోరారు.

నోటిఫికేషన్‌లో క్యూఆర్ కోడ్ ఇస్తే రైతులకు అర్థం కాలేదు

రోడ్డు విస్తరణకు సంబంధించి ప్రభుత్వం నోటిఫికేషన్‌లో సర్వే నంబర్లు తదితర వివరాలు క్యూఆర్ కోడ్ ఇచ్చారని, అది చాలమందికి అర్థంకాలేదని బాధిత రైతులు అన్నారు. నసరావుపేట మున్సిపల్ పరిధి నుంచి బయటకు తీసుకెళ్లాలని జొన్నలగడ్డ, కేసానుపల్లి, రావిపాడు, ఇస్సాపాలెం, గుంట గార్లపాడు రైతులు కోరారు. వ్యవసాయం మీద ఆధారపడే చిన్న, సన్నకారు రైతులే అధికంగా ఉన్నారని, భూములు ప్రభుత్వం లాక్కుంటే తీవ్రంగా నష్టపోతారని చెప్పారు. రైతులందరూ విడివిడిగా అభ్యంతరాలు ఇవ్వడానికి ప్రయత్నించారు. అయితే అభ్యంతరాలను స్వీకరించలేదు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ 167-ఏ హైవే పాత అలైన్‌మెంట్ ప్రకారం పూర్తిచేస్తే రెండు సంవత్సరాల్లోనే అది పట్టణంలో కలిసి పోతుందన్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు తెలిజేయాలని కోరారు. అభ్యంతరాలు తీసుకోకపోవడంపై ఆందోళన వ్యక్తం చేశారు.



కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న 167-ఏ బాధిత రైతులు

ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం



చిలకలూరిపేట, ఏప్రిల్ 6: బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం నియోజకవర్గ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ నియోజకవర్గ కన్వీనర్ తాటిపర్తి జయరామిరెడ్డి బీజేపీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హాజరైన వారికి మిఠాయిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ, అనుబంధ సంఘాల నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, కొత్తూరి బ్రహ్మానందం, పులుగుజ్జు మహేష్, అన్నపురెడ్డి లక్ష్మణ్, కస్తూరి వెంకటేశ్వర్లు, గురుస్వామి పాల్గొన్నారు.

వినుకొండ, ఏప్రిల్ 6: పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా బీజేపీ పల్నాడుజిల్లా అధ్యక్షుడు ఆలోకం సుధాకర్‌బాబు, మాజీ ఎమ్మెల్యేలు జీవీ ఆంజనేయులు, మక్కెన మల్లికార్జునరావులు పాల్గొన్నారు. పండిట్ దీన్‌దయాల్, డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ, భారతమాత చిత్రపటాలకు నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ బీజేపీ ఆవిర్భావం, ప్రధాని మోడీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను తెలియజేశారు. గోరింట్ల సత్యనారాయణ, మేడం రమేష్, కన్వీనర్ యార్లగడ్డ లెనిన్‌కుమార్, గొడవర్తి సుజాత తదితరులు పాల్గొన్నారు.

యథేచ్ఛగా ఎన్నికల కోడ్ ఉల్లంఘన

● జగనన్న కాలనిలో ప్లాట్లు ఇస్తామని వైసీపీ ప్రచారం

● ప్రభుత్వ భూమిని చదును చేస్తున్న వైసీపీ నాయకులు



చెట్లను పీకేస్తున్న పొక్లెయిన్

నరసరావుపేట రూరల్, ఏప్రిల్ 6: త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు వైసీపీ నాయకులు శతవిధాలా ప్రయత్నిస్తున్నారు. నరసరావుపేట మండలం పెద తురకపాలెంలో గత టీడీపీ ప్రభుత్వం గ్రామంలో ఆర్‌టీవో కార్యాలయం నిర్మాణం కోసం అప్పటి సీఎం నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. అయినా నేటికి భవనాల నిర్మాణం కార్యరూపం దాల్చలేదు. ఈ నేపథ్యంలో గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు ఆ ప్రభుత్వ స్థలాన్ని శుభ్రం చేసి జగనన్న కాలని ఏర్పాటు చేసేందుకు శనివారం పనులు ప్రారంభించారు. దీనిపై టీడీపీ గ్రామ నాయకులు మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా కేవలం ప్రజలను ప్రలోభ పెట్టేందుకే వైసీపీ నాయకులు మరోసారి ప్రజలను మోసేంచేసే ప్రయత్నం చేస్తున్నారని ప్రజలు ఎవరూ మోసపోవద్దన్నారు. దీనిపై జిల్లా ఎన్నికల అధికారిని కలసి పిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

వాహన తనిఖీలు క్షుణ్ణంగా చేపట్టాలి

● పల్నాడు జిల్లా ఎస్పీ బిందుమాధవ్



రొంపిచర్ల పరిధిలోని అన్నవరప్పాడు వద్ద తనిఖీల్లో పాల్గొన్న ఎస్పీ బిందుమాధవ్

నరసరావుపేట లీగల్, ఏప్రిల్ 6: త్వరలో 2024 సార్వత్రిక ఎన్నికలు జరగనున్న దృష్ట్యా పల్నాడు జిల్లాలోకి ఎటువంటి అక్రమ మద్యం, పరిమితికి మించిన నగదు రవాణా కార్యకలాపాలు జరగకుండా నివారించే విధంగా నిరంతరం అప్రమత్తంగా ఉంటూ వాహన తనిఖీలు క్షుణ్ణంగా నిర్వహించాలని జిల్లా పోలీసు అధికారులకు, సిబ్బందికి ఎస్పీ సూచించారు. శనివారం రొంపిచర్ల పోలీసుస్టేషన్ పరిధిలోని అన్నవరప్పాడు గ్రామం వద్ద అద్దంకి - నార్కెట్‌పల్లి హైవేపై ఉన్న జిల్లా పోలీసు చెక్‌పోస్టును ఆకస్మికంగా తనిఖీ చేశారు. వాహన తనిఖీల సమయంలో ఏమైనా వాహనాలు, వ్యక్తులు, అనుమానాస్పదంగా కన్పిస్తే వెంటనే సిబ్బంది పైఅధికారులకు తెలియపరచి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీసు చెక్‌పోస్టు వద్ద పోలీసు అధికారులు, సిబ్బంది షిఫ్ట్‌లలో నిరంతరం విధులు నిర్వహిస్తూ తనిఖీలు చేపడతారన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని పోలీసులకు ప్రజలు సహకరించాలన్నారు. కాగా ఎస్పీ బిందుమాధవ్ ఆదేశాల మేరకు ఏఆర్ అదనపు ఎస్పీ రామచంద్రరాజు నాగార్జున సాగర్ పోలీసుస్టేషన్ పరిధిలోని అంతర్ రాష్ట్ర పోలీసు చెక్ పోస్టును ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యక్రమంలో మాచర్ల పట్టణ సీఐ శరత్‌బాబు, ఎస్ఐ గోపాల్, నాగార్జునసాగర్ ఎస్ఐ కొండారెడ్డి, సీఐఎస్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

చెక్ పోస్టు వద్ద బీఎస్ఎఫ్ బలగాల తనిఖీలు

రొంపిచర్ల, ఏప్రిల్ 6: మండలంలోని అన్నవరప్పాడు చెక్ పోస్టు వద్ద బీఎస్ఎఫ్ బలగాలు శనివారం తనిఖీలు చేపట్టాయి. ప్రకాశం, పల్నాడు జిల్లాల సరిహద్దు చెక్ పోస్టును ఎన్నికల నేపథ్యంలో ఇక్కడ ఏర్పాటు చేశారు. అక్రమంగా మద్యం, డబ్బు రవాణా కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్టు ఎస్ఐ రవీంద్ర తెలిపారు. రొంపిచర్ల పోలీసులు, బీఎస్ఎఫ్ బలగాలు తనిఖీల్లో పాల్గొన్నాయి.

చికిత్స పొందుతూ రైతు మృతి

శావల్యాపురం, ఏప్రిల్ 6: పాము కాటుకు గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతూ రైతు మృతి చెందిన ఘటన శావల్యాపురంలో శనివారం జరిగింది. ఎస్ఐ చల్లా సురేష్ తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన చింతా హరిబాబు (45) గతనెల 30వతేదీన పొలానికి వెళ్ళి గడ్డి కోస్తుండగా విషసర్పం కరవడం అక్కడే పడిపోయాడు. పొలానికెళ్ళిన రైతులు హరిబాబు నోటివెంట నురుగు వస్తుండడంతో పాము కరచినట్లు గుర్తించి కుటుంబసభ్యులకు, 108 సిబ్బందికి సమాచారమందించడంతో వారు వినుకొండ ఆస్పత్రికి తరలించారు అక్కడ రెండ్రోజులు చికిత్స పొందాక మెరుగైన వైద్యం కోసం నర్సరావుపేటకు తరలించి అక్కడి నుంచి గుంటూరు ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ హరిబాబు శనివారం మధ్యాహ్నాం మృతి చెందాడు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. హరిబాబు భార్య శ్రీదేవి ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

టీడీపీ హయాంలోనే బీసీలకు, మైనార్టీలకు న్యాయం

● మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు



బీసీ సదస్సులో మాట్లాడుతున్న మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట అర్బన్, ఏప్రిల్ 6: రాష్ట్రంలో బీసీలకు, మైనార్టీలకు న్యా యం చేసింది టీడీపీ మాత్రమే మాజీ మంత్రి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ఎన్‌టీఆర్ నుంచి చంద్రబాబు వరకు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్న ప్రతిసారి ఇది అక్షర సత్యం అని నిరూపించారని, 40 సంవత్సరాలు పైబడిన పార్టీ ప్రస్థానంలో ఈ రోజుకు బీసీలను, మైనార్టీలను ఎవ్వరూ తెలుగుదేశం పార్టీ నుంచి విడదీయలేక పోయారంటే అదే కారణమన్నారు. పట్టణంలోని 11వ క్లస్టర్ పరిధిలో ఇన్‌చార్జ్ మద్దిబోయిన శివ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన జయహో బీసీ సదస్సులో ప్రత్తిపాటి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ గడిచిన ఐదు సంవత్సరాలుగా ముఖ్యమంత్రి జగన్ బీసీ ఉప కులాల్లో ఎవ్వరికీ కనీసం న్యాయం చేయలేక పోయారన్నారు. పేరుకు 56 కార్పోరేషన్‌లు ఏర్పాటు చేసిన వాటికి నిధులు, విధులు లేకుండా ఉత్సవ విగ్రహాలుగా మార్చారని మండి పడ్డారు. తెలుగుదేశం పార్టీ ప్రకటించిన బీసీ డిక్లరేషన్, కూటమి ప్రభుత్వంలో తీసుకురానున్న బీసీ రక్షణ చట్టంతో ఈ వర్గాల వారందరికీ న్యాయం జరుగుతుందనారు. ప్రతి బీసీ కుటుంబం ఆత్మగౌరవంతో, సుఖ సంతోషాలతో ఏ లోటు లేకుండా జీవించేలా టీడీపీ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేసి తెలుగుదేశం కూటమి అభ్యర్థులను గెలిపించి చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకుందామని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు తోట రాజారమేష్, బీజేపీ నాయకులు జయరామిరెడ్డి, టీడీపీ నాయకులు తన్నీరు పుల్లారావు, భీమవరపు సుబ్బారావు, తుపాకుల అప్పారావు, షేక్ సాయి బాబా, చింతకాయల కోటి పాల్గొన్నారు.

బీసీల ద్రోహి వైసీపీ ప్రభుత్వం : అరవిందబాబు



బీసీ సదస్సులో పాల్గొన్న చదలవాడ అరవిందబాబు, గోనుగుంట్ల కోటేశ్వరరావు

రొంపిచర్ల, ఏప్రిల్ 6 : బీసీల ద్రోహి వైసీపీ ప్రభుత్వమని నరసరావుపేట టీడీపీ ఎ అసెంబ్లీ అభ్యర్థి చదలవాడ అరవిందబాబు శనివారం తెలిపారు. రొంపిచర్లలో జయహో బీసీ సదస్సు సమావేశం జరిగింది. రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శులు గోనుగుంట్ల కోటేశ్వరరావు, వేల్పుల సింహాద్రి యాదవ్‌లతో కలసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అరవిందబాబు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో బీసీలపై దాడులు పెరిగాయని తెలిపారు. ఎంతో మందిని హత్యలు చేశారన్నారు. బీసీ డిక్లరేషన్ ఇచ్చిన ఘనత చంద్రబాబునాయుడుదేనని తెలిపారు. టీడీపీ అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాల్లో సీట్లను అధికంగా కేటాయించారన్నారు. టీడీపీ ప్రభుత్వానికి అండగా ఉండి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పులుకూరి జగ్గయ్య, గాడిపర్తి సురేష్, కల్లి మల్లారెడ్డి, బీసీ సంఘం నాయకులు నరసింహారావు, మంజుల ఆంజనేయులు, కోనేటి నరసింహారావు, దేనువకొండ సాంబశివరాజు తదితరులు పాల్గొన్నారు.

సాగర్ జలాలతో మంచినీటి చెరువును నింపాలి

● సీపీఎం మండల కార్యదర్శి మోహన్‌చంద్



ఎంపీడీవోకి వినతిపత్రాన్ని అందజేస్తున్న మోహన్‌చంద్

శావల్యాపురం, ఏప్రిల్ 6: వేసవిలో ప్రజలకు తాగునీటి ఎద్దడి లేకుండా ప్రభుత్వం త్వరలో విడుదల చేయనున్న సాగర్ జలాలతో మంచినీటి చెరువులను నూరుశాతం నింపేలా పటిష్టమైన చర్యలు చేపట్టాలని సీపీఎం మండల కార్యదర్శి కేవీఆర్ మోహన్‌చంద్ స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కొర్రపాటి కవితాచౌదరిని శనివారం కలసి వినతిపత్రం సమర్పించారు. ఆయన మాట్లాడుతూ ఇటీవల తాగునీటి చెరువులు నింపుకొనేందుకు ప్రభుత్వం సాగర్ జలాలను విడుదల చేస్తే శావల్యాపురంలో పంచాయతీ కార్యదర్శి, పాలకవర్గం నిర్లక్ష్యం కారణంగా ప్రజలకు తాగేందుకు గుక్కెడు నీరు లేకుండా పోయిందన్నారు. ఈనెల 8వతేదీన మరలా సాగర్ జలాలు విడుదల కానున్నాయని, సాగర్ కెనాల్ నుంచి తాగునీటి చెరువుకు వచ్చే కాలువలో పిచ్చికంప, గడ్డితో నిండిపోయి అధ్వానంగా ఉందని, కాలువను వెంటనే బాగుచేయించి చెరువును పూర్తిగా నింపేలా చర్యలు చేపట్టాలని కోరారు. తాగునీటి పథకం నిర్వహణకు ఒక్కో కులాయికి రూ.100 చొప్పున వసూలు చేస్తున్నారని, వాటి జమా ఖర్చుల నిర్వహణపై అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని కోరారు. సీపీఎం నాయకులు గణపర్తి వెంకటేశ్వర్లు, దుగ్గెంపూడి వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆజాద్‌నగర్ కాలనీవాసులకు తాగునీరు అందించాలి

వినుకొండ టౌన్, ఏప్రిల్ 6: పట్టణంలోని ఆజాద్ నగర్ కాలనీవాసులు తాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నారని, మంచినీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ సీపీఐ నాయకులు కాలనీవాసులతో కలసి శనివారం మున్సిపల్ కార్యాలయానికి వెళ్ళి మేనేజర్ శ్రీనివాసులును కలసి వినతిపత్రాన్ని అందజేశారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎండలు తీవ్రంగా ఉండడంతో భూగర్భ జలాలు ఇంకిపోయి బోరుల్లో చుక్క నీరు రాక కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారని, మంచినీరు కొనుక్కొని తాగే పరిస్థితి నెలకొందన్నారు. కాలనీవాసుల సమస్యను పరిష్కరించి పట్టణంలో బాటసారులకు చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. వినతిపత్రాన్ని ఫ్యాక్స్ ద్వారా జిల్లా కలెక్టర్‌కు కూడా పంపామన్నారు. సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

మాతృ శిశు మరణాలపై సమీక్ష

నరసరావుపేట లీగల్, ఏప్రిల్ 6: జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో శనివారం పల్నాడు ఉప జిల్లాస్థాయి మాతృ, శిశు మరణాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశానికి అధ్యక్షత వహించిన డీఎంహెచ్‌వో డాక్టర్ బీ రవి మాట్లాడుతూ మాతృ శిశు మరణాలకు సంబంధించి కారణాలను అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులో ఈ విధమైన మాతృ, శిశు మరణాలు జరగరాదని సూచించారు. గర్భిణులందరినీ పోషకాహారం తీసుకొనే విధంగా తగిన సమయానికి అన్ని పరీక్షలు, గర్భస్త శిశువు కదలికలు తెలుసుకోవటానికి ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచితంగా చేసే అల్ట్రాసోనోగ్రఫీ, టిఫా పరీక్షలను చేయించుకొనే విధంగా ప్రోత్సహించాలన్నారు. సమావేశంలో పట్టణంలోని శ్రీరాంపురం, గురజాల పరిధిలోని ఒక మాతృ మరణం, కరాలపాడు పీహెచ్‌సీ, ఆరేపల్లి ముప్పాళ్ళ పీహెచ్‌సీ, వడ్డవల్లి కాలనీ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని సిబ్బంది పాల్గొన్నారు. సదరు వైద్యశాల నుంచి మాతృ, శిశు మరణాలకు కారణాలను అడిగి తెలుసు కున్నారు. కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ డాక్టర్ బీ రంగారావు, డాక్టర్ బీ గీతాంజలి, మంత్రునాయక్, డాక్టర్ లక్ష్మణరావు, సురేఖ, సీడీపీవో బీ అనురాధ, ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారులు, ఏఎన్ఎంలు, ఆశాలు, తల్లిదండ్రులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బొగ్గరం విద్యార్థికి అవార్డులు

ఈపూరు, ఏప్రిల్ 6: జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో నిర్వహించిన సైన్స్ ప్రయోగాల పోటీల్లో రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు అవార్డులు సాధించినట్లు హైస్కూల్ హెచ్ఎం వీరప్పయ్య శనివారం తెలిపారు. పాఠశాలకు చెందిన 9వతరగతి విద్యార్థి బి.స్వాతి జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి, పీ చెన్నకేశవ్ రాష్ట్ర స్థాయిలో మూడో బహుమతి సాధించారు. విద్యార్థులను సైన్స్ ఉపాధ్యాయిని, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ అభినందించారు.